# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జిలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి


8977761499/9110308094



ప్రచురణ ,తెలంగాణ. సంపుటి : 14 సంచిక : 246, పేజిలు : 12, వెల రూ. 2, /- సోమవారం -06 - జూలై - 2026


## ‘మేము మంచివాళ్ళం కాబట్టే ఇరాన్‌కు వారం రోజుల విరామం ఇచ్చాం’

- ఇరాన్ మాజీ అత్యున్నత నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల కార్యక్రమాలు జరుగుతున్నాయి.



ఇరాన్ మాజీ అత్యున్నత నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల కార్యక్ర మాలు జరుగుతున్నాయి. మిగతా 2లో

## అమెరికా కథనాలన్నీ అవాస్తవం: ఇజ్రాయెల్


- ఇరాన్ అగ్రనేతలను ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకుందంటూ ఇటీవల న్యూయార్క్ టైమ్స్ కథనం
- అమెరికా ఉప్పందించడంతో ఇరాన్ అప్రమత్తమైందని వెల్లడి



శాంతి చర్చల్లో పాల్గొన్న ఇరాన్ కీలక నేతలను తాము హత్య చేయాలనుకున్నట్లు అమెరికా మీడియా ప్రచురించిన కథనాన్ని ఇజ్రాయెల్ తీవ్రంగా ఖండించింది. ఆ వార్త పూర్తిగా మిగతా 2లో

## బలూచిస్థాన్‌లో ఘోర ప్రమాదం.. 40 మంది దుర్మరణం

- పాకిస్థాన్ దక్షిణ పశ్చిమ రాష్ట్రం బలూచిస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.



పాకిస్థాన్ దక్షిణ పశ్చిమ రాష్ట్రం బలూచిస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న ఓ బస్సు లోయలో పడిపోవడంతో 40 మంది మృతి చెందారు. మరో 8 మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.ఉదయం క్వెట్టా నుంచి దేశ రాజధాని మిగతా 2లో

## ఆర్ఆర్ ట్యాక్స్ కాస్తా ఆర్‌పీ ట్యాక్స్



- కర్ణాటకలో మాదిరిగానే ఇక్కడా సీఎంగా రేవంత్‌రెడ్డిని మార్చాలని ఒరిజినల్ కాంగ్రెస్‌నేతలు పట్టుబట్టడంతో రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే అందుకు ప్రయత్నించినా ప్రియాంకా గాంధీ, కేసీ వేణుగోపాల్ అడ్డుపడ్డారని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు.
- నెల నెలా రెన్యువల్, రీచార్జ్ సీఎంగా రేవంత్ మారారని, ఢిల్లీకి మూటలు పంపినంత కాలం ఇది కొనసాగే అవకాశాలున్నాయని వ్యాఖ్యానించారు.
- గతంలో రేవంత్--రాహుల్ (ఆర్ఆర్)ట్యాక్స్‌కు బదులు ఇప్పుడు రేవంత్--ప్రియాంక (ఆర్‌పీ)ట్యాక్స్‌గా పరిస్థితులు మారాయని చెప్పారు.

కర్ణాటకలో మాదిరిగానే ఇక్కడా సీఎంగా రేవంత్‌రెడ్డిని మార్చాలని ఒరిజినల్ కాంగ్రెస్‌నేతలు పట్టుబట్టడంతో రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే అందుకు ప్రయత్నించినా ప్రియాంకా గాంధీ, కేసీ వేణుగోపాల్ మిగతా 2లో

## ‘మిడ్జిల్ నుంచి మీ గుండెల్లో రేవంతన్న దాకా..’

- పోరాటంలో తోడుగా నిలిచిన వారికి కృతజ్ఞతలు
- తెలంగాణ పునర్నిర్మాణ శ్రామికుడిగా ముందుకెళ్తా..
- ప్రజల ప్రేమే నా బలం.. 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానంపై సీఎం రేవంత్‌రెడ్డి
- ఈ అద్భుత ప్రయాణం నా జీవితంలో ప్రత్యేక అధ్యాయం
- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి తన రాజకీయ జీవితంలో 20 వసంతాలు పూర్తి చేసుకున్నారు.
- దశాబ్దాల ప్రజా జీవితాన్ని నెమరువేసుకుంటూ శనివారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ‘ఎక్స్’ వేదికగా ఆయన ఒక ఆసక్తికరమైన, భావోద్వేగ భరితమైన పోస్ట్ చేశారు.
- తన ప్రయాణంలో అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.
- ‘లక్షల అక్షరాలతో రాసినా... కోట్ల పదాలను కూర్చి చెప్పినా.. తరగని మధుర జ్ఞాపకం ఈ రెండు దశాబ్దాల ప్రజా జీవితం’ అని సీఎం రేవంత్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.
- నాడు మిడ్జిల్‌లో సాధారణ ‘రేవంత్ రెడ్డి’గా మొదలైన తన రాజకీయ ప్రయాణం, నేడు తెలంగాణ ప్రజలందరి గుండెల్లో ‘రేవంతన్న’గా నిలిచే వరకు సాగడం తన జీవితంలో ఒక ప్రత్యేక అధ్యాయమని ఆయన అభివర్ణించారు.

### 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానంపై సీఎం రేవంత్ భావోద్వేగ ట్వీట్


### ఐదో విడత రైతు భరోసా నిధులు విడుదల..

### మధుర జ్ఞాపకం.. ఈ ప్రజా జీవితం



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి తన రాజకీయ జీవితంలో 20 వసంతాలు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా తన రెండు దశాబ్దాల ప్రజా జీవితాన్ని నెమరువేసుకుంటూ శనివారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ‘ఎక్స్’ వేదికగా ఆయన ఒక ఆసక్తికరమైన, భావోద్వేగ భరితమైన పోస్ట్ చేశారు. తన ప్రయాణంలో అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.‘లక్షల అక్షరాలతో రాసినా... మిగతా 2లో

## హరీష్ రావు దళిత బిడ్డల గురించే అడుగుతున్నారు





- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడితే దళిత బిడ్డను హరీష్ రావు అవమానించారని అంటున్నారని, కానీ హరీష్ రావు మాట్లాడుతుందే దళిత బిడ్డల కోసమని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.
- ఒక దళిత బిడ్డ చెప్పుల కంపెనీకి గురుకులాల్లో టెండర్ ఇవ్వమంటే కూడా ఇవ్వలేదు, దాని గురించి హరీష్ రావు ప్రశ్నిస్తున్నారని చెప్పారు.

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడితే దళిత బిడ్డను హరీష్ రావు అవమానించారని అంటున్నారని, కానీ హరీష్ రావు మాట్లాడుతుందే దళిత బిడ్డల కోసమని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మిగతా 2లో

## సింగరేణి సంస్థపై ప్రతిపక్ష నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారు

### సింగరేణిపై బీఆర్ఎస్ కుట్ర

- సింగరేణిలో 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందంటూ బీఆర్ఎస్ ఆరోపణలు చేస్తోందని, కానీ, ఒక్క కిలో కూడా మాయం కాలేదని స్పష్టం చేశారు
- సింగరేణి సంస్థకు బీఆర్ఎస్ హయాంలో ఒక్క కోల్ బ్లాక్‌నైనా తెచ్చారా అని నిలదీశారు.



సింగరేణి సంస్థపై ప్రతిపక్ష నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని భట్టి మండిపడ్డారు. సింగరేణిలో 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందంటూ బీఆర్ఎస్ ఆరోపణలు చేస్తోందని, కానీ, ఒక్క కిలో కూడా మిగతా 2లో

## కొత్త పేర్లను పంపే ప్రసక్తే లేదు



పార్టీ పేరు మార్చాలంటూ ఈసీ ఆదేశం..

ఘాటుగా స్పందించిన కవిత

15 రోజుల్లోగా మూడు ప్రత్యామ్నాయ పేర్లను సమర్పించాలని కవితకు ఈసీ సూచన

కొత్త పేర్లు పంపకపోతే పార్టీ దరఖాస్తును క్లోజ్ చేస్తామని హెచ్చరిక

సొంత పార్టీ స్థాపనతో తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త మిగతా 2లో

## ప్రత్యేక అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ బండారం బట్టబయలు చేస్తాం

### కుర్చీ, శాలువా రెడీ చేసినా రాలేదు

- అప్పులపై చర్చకు సవాల్ చేసిన సీఎం, మంత్రులు పారిపోయారు
- జూపల్లి కోసం అన్నీ సిద్ధం చేసి 3 గంటలు వేచి చూశా.... బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు
- హరీశ్‌రావు అరెస్టు, గన్‌పార్కుకు వెళ్లకుండా అడ్డుకోవడం పిరికితనం
- రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలకు పాల్పడుతున్నాయి



రాష్ట్ర అప్పులపై బహిరంగ చర్చకు సవాల్ చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన మంత్రులు చర్చకు రాకుండా తోక ముడిచి పారిపోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు. మిగతా 2లో

## అప్పుల పేరిట కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామా



- రాష్ట్రంలో గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు అప్పులు, అవినీతి, అక్రమాలు తప్ప చేసిందేమీ లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.
- తెలంగాణలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పని వెనుక కేంద్ర ప్రభుత్వ నిధులే ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్రంలో గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు అప్పులు, అవినీతి, అక్రమాలు తప్ప చేసిందేమీ లేదని మిగతా 2లో

## పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రభుత్వం ముఖం చాటేసింది

- బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు
- ఆరోపణలు నిరూపించలేని మంత్రి రాజీనామా చేయాలి
- గురుకుల టెండర్లలో దాదాపు రూ.2 వేల కోట్ల అవినీతి జరిగింది
- చేనేత కార్మికులకు, దళిత సంస్థలకు అన్యాయం చేశారు
- రియల్ ఎస్టేట్ ఒక పెద్ద వ్యాపారం. రియల్ ఎస్టేట్ బాగుంటే దానికి అనుబంధంగా ఎన్నో రంగాలు బాగుంటాయి.
- రియల్ ఎస్టేట్ రంగం బాగా నడిస్తే ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ ఆదాయం పెరుగుతుందని, అలాగే సిమెంట్, స్టీల్, టైల్స్, శానిటరీ, మార్బుల్స్ వంటి అనేక రంగాలకు ఉపాధి లభిస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు చెప్పారు.

### సిద్దిపేటకు రేవంత్ రెడ్డి గ్రహణం పట్టింది..

### కాంగ్రెస్ పాలనలో రియల్ ఎస్టేట్ వ్యాపారం రివర్స్ : హరీశ్ రావు

### సవాల్ విసిరిన జూపల్లి చర్చకు రాకుండా పారిపోయారు



రియల్ ఎస్టేట్ ఒక పెద్ద వ్యాపారం. రియల్ ఎస్టేట్ బాగుంటే దానికి అనుబంధంగా ఎన్నో రంగాలు బాగుంటాయి. రియల్ ఎస్టేట్ రంగం బాగా నడిస్తే ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ ఆదాయం పెరుగుతుందని, అలాగే సిమెంట్, స్టీల్, టైల్స్, శానిటరీ, మార్బుల్స్ వంటి అనేక రంగాలకు ఉపాధి లభిస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు చెప్పారు. సిద్దిపేటలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆత్మీయ సమ్మేళనంలో హరీశ్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. మిగతా 2లో

## రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తగా ఉండాలి



- ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు.
- పంటల ఎంపికలో జాగ్రత్త వహించాలని, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

హుజుర్‌నగర్: ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. మిగతా 2లో

## ఉత్త టూర్ గ్రామం పాల సంఘం చైర్మన్ గా నూతనంగా నియమితులైన ఏనుగుల వెంకటరెడ్డిని శాలువాతో సత్కరించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ .రామన్నపేట మండలం ఉత్తటూర్ గ్రామ పాల సంఘం చైర్మన్‌గా నూతనంగా నియమితులైన ఎనుగుల వెంకట్ రెడ్డి ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి పాల సంఘాలు కీలక భూమిక పోషిస్తాయని, రైతులు పాల ఉత్పత్తిదారుల సంక్షేమం కోసం సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన చైర్మన్ ఎనుగుల వెంకట్ రెడ్డి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని అభినందనలు తెలిపారు.

## జర్నలిస్టు పిల్లల ఫీజు రాయితీ సర్క్యులర్ కోసం ఈనెల 6న నిరసనలు .

**జర్నలిస్టులకు, టీయూడబ్ల్యూజే సభ్యులకు, బాధ్యులకు గార్లపాటి కృష్ణారెడ్డి పిలుపు .**

**మండల, డివిజన్, నియోజకవర్గ, జిల్లా కేంద్రం లో ఎక్కడికక్కడ నిరసనలతో పాటు, అధికారులకు వినతి పత్రం అందజేయాలి.**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్. నల్లగొండ జిల్లాలో జర్నలిస్టు కుటుంబ సభ్యుల పిల్లల పాఠశాల విద్య కోసం ఫీజు రాయితీ సర్క్యులర్ జారీ చేయడంలో విద్యాశాఖ నిర్లక్ష్యం చేయడాన్ని నిరసిస్తూ ఈనెల 6వ తేదీన సోమవారం అన్ని మండల, డివిజన్, నియోజకవర్గ, జిల్లా కేంద్రంలో నిరసనలు ధర్నాలు చేపట్టి అధికారులకు వినతిపత్రం అందజేయాలని టి యు డబ్ల్యు జె ( ఐజేయు )జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా కలెక్టరేట్లో డిఆర్‌ఓకు, జిల్లా విద్యాశాఖ అధికారికి జూన్ 5వ తేదీన వినతిపత్రం సమర్పించడం జరిగింది అన్నారు. అయితే పాఠశాలలు ప్రారంభమై 20 రోజులు కావస్తున్నా ఫీజు రాయితీ సర్క్యులర్ ఇవ్వడంలో కాలయాపన చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని అనేక జిల్లాలలో సర్క్యులర్ ఇవ్వగా, నల్లగొండ జిల్లాలో మాత్రం కమిషనరేట్ నుంచి అనుమతి రావాలంటూ జిల్లా విద్యాశాఖ అధికారులు పేర్కొనడం విచారకరమన్నారు. సర్క్యులర్ జారీ అయ్యే వరకు జిల్లా వ్యాప్తంగా టి యు డబ్ల్యు జే (ఐ జే యు ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ ఆందోళన కార్యక్రమాలలో జిల్లాలోని జర్నలిస్టులతో పాటు టియుడబ్ల్యూజే సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ముత్యాలమ్మ సన్నిధిలో మంత్రి పొంగులేటి

**బోదులబండలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న శీనన్న**

**అమ్మవారికి ప్రత్యేక పూజలు.. అర్చకుల వేదాశీర్వచనం**

**భక్తులకు స్వయంగా వడ్డించి.. మహా అన్నదానాన్ని ప్రారంభించిన మంత్రి**



నేలకొండపల్లి :లోకల్ గైడ్ :జననేత పొంగులేటి శీనన్న రాకతో నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామం రాజకీయ, ఆధ్యాత్మిక కోలాహలంగా మారింది. గ్రామంలో ఆదివారం కనులపండువగా నిర్వహించిన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఆయన



ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మంగళవాయిద్యాల మోతలు, భక్తుల జయజయధ్వానాల నడుమ ఆలయానికి చేరుకున్న మంత్రి పొంగులేటి.. అమ్మవారి దివ్య స్వరూపాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన మహా అన్నదాన వితరణను ఆయన ఘనంగా ప్రారంభించి, స్వయంగా వడ్డించి అందరినీ ఆకట్టుకున్నారు.

**- రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి**

పూజల అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అర్చకులు వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల మధ్య ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. ముత్యాలమ్మ అమ్మవారి కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి తెలంగాణ పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.

## ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ: ఎమ్మెల్సీ తాతా మధు



లోకల్ గైడ్. ఖమ్మం.తెలంగాణ భవన్,ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంఖమ్మం నగరంలోని జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం (తెలంగాణ భవన్) లో ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగగా, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తన సిఫార్సులతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కూడా పాల్గొన్నారు.మొత్తం 33 మంది లబ్ధిదారులకు సుమారు 9 లక్షల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ , మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ... పేద ప్రజల ఆరోగ్య భద్రతకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పెద్దపీట వేసిందని గుర్తుచేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ముఖ్యంగా సీఎంఆర్ఎఫ్ ద్వారా వేలాది మంది పేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందిందని, ఆ ప్రభుత్వ ఆశయాలే పార్టీని ప్రజలకు మరింత దగ్గర చేశాయని ఆయన పేర్కొన్నారు. కష్ట కాలంలో పేదలకు అండగా నిలవడమే బీఆర్ఎస్ లక్ష్యమని స్పష్టం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ... నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ అనేది ఒక సంజీవనిలా పనిచేసిందని కొనియాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిందని, నాటి అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రాముఖ్యతను ప్రజలు ఎన్నటికీ మరువరని అన్నారు. అదే సమయంలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎదురైన కొన్ని క్లిష్టమైన సమస్యలు, సవాళ్లు మరియు వాటిని ప్రభుత్వం అధిగమించిన తీరును, ప్రస్తుత రాజకీయ పరిస్థితులను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు.తమకు కష్టకాలంలో వైద్య సహాయం అందేలా సిఫార్సు చేసి, చెక్కులు ఇప్పించిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకత్వానికి లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, కనగాల వెంకటరావు, నాయకులు ఉప్పల వెంకటరమణ, ముత్యాల వెంకటప్పారావు, లాకవత్ గిరి బాబు, పొట్ల శ్రీనివాస్, కట్టా అజయ్ కుమార్, బలుసు మురళీకృష్ణ, యలమద్ది రవి, లింగనబోయిన సతీష్, మహమ్మద్ రఫీ, మంచా నాయక్, ఇటుకల శ్రీనివాస్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ సన్నిధిలో మంత్రి పొంగులేటి






లోకల్ గైడ్. ఖమ్మంబోదులబండలో విగ్రహ.ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న శీనన్నఅమ్మవారికి ప్రత్యేక పూజలు.. అర్చకుల వేదాశీర్వచనంభక్తులకు స్వయంగా వడ్డించి.. మహా అన్నదానాన్ని ప్రారంభించిన మంత్రినేలకొండపల్లి : జననేత పొంగులేటి శీనన్న రాకతో నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామం రాజకీయ, ఆధ్యాత్మిక కోలాహలంగా మారింది. గ్రామంలో ఆదివారం కనులపండువగా నిర్వహించిన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మంగళవాయిద్యాల మోతలు, భక్తుల జయజయధ్వానాల నడుమ ఆలయానికి చేరుకున్న మంత్రి పొంగులేటి.. అమ్మవారి దివ్య స్వరూపాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన మహా అన్నదాన వితరణను ఆయన ఘనంగా ప్రారంభించి, స్వయంగా వడ్డించి అందరినీ ఆకట్టుకున్నారు.రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలిపూజల అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అర్చకులు వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల మధ్య ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. ముత్యాలమ్మ అమ్మవారి కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి తెలంగాణ పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.

## యువ కార్మికుల హక్కులకు సంఘటిత పోరాటమే ఆయుధం.

**యంగ్ వర్కర్ స్టీరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ పి.శ్రీకాంత్**




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ . సంఘటిత,అసంఘటిత రంగంలో పనిచేస్తున్న యువ కార్మికులకు కనీస వేతనాలు, సామాజిక భద్రత, ఉద్యోగ రక్షణ హక్కులు దక్కాలంటే సంఘటిత పోరాటాలే ప్రధాన ఆయుధమని లితెలంగాణ యంగ్ వర్కర్స్ కన్వీనర్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ పిలుపునిచ్చారు.ఆదివారం సిఐటియు జిల్లా కమిటీ అనుబంధ రంగాల్లో పనిచేస్తున్న యంగ్ వర్కర్స్ జిల్లా సదస్సు సిఐటియు జిల్లా కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రయివేటీకరణ, కాంట్రాక్టీకరణ విధానాల కారణంగా యువ కార్మికులు తీవ్ర దోపిడీకి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోని అసంఘటిత రంగ యువతలో అత్యధిక మందికి కనీస వేతనాలు,ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సామాజిక భద్రతా సౌకర్యాలు అందడం లేదన్నారు. ఉద్యోగ భద్రత లేకపోవడం, పని గంటల పెంపు, తక్కువ వేతనాల సమస్యలపై యువత సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్మిక చట్టాలపై అవగాహన పెంపొందించుకొని హక్కుల సాధన కోసం ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనాలని యువతకు పిలుపునిచ్చారు.సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి బలమైన కార్మిక ఉద్యమాల నిర్మాణం అవసరమని స్పష్టం చేశారు. నిరుద్యోగ యువత భవిష్యత్తుకు సవాల్ గా మారిందని అన్నారు. నిరుద్యోగం, అస్థిర ఉద్యోగాలు యువత భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయని అన్నారు. కార్మిక చట్టాల అమలులో నిర్లక్ష్యం కారణంగా అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయని పేర్కొన్నారు.యువత కార్మిక సంఘాల్లో చేరి హక్కుల సాధన కోసం ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం జిల్లా స్టీరింగ్ కన్వీనింగ్ కమిటీ 15 మందితో ప్రకటించారు. జిల్లా కన్వీనర్ గా చిన్న పాక లక్ష్మీనారాయణ కో కన్వీనర్లుగా ఎం రవి నాయక్, భీమ గాని గణేష్ మరోమండి 12 మంది సభ్యులను ప్రకటించారు.ఈ సదస్సులో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, భీమ గాని గణేష్, బండారి మధు గంజి రాజేష్ ఏర్పుల శ్రావణ్ జి కొండల్ టి రాజు పోగల శశిధర్ ఏ నరేష్ భాగ్యరాణి తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం . నలుగురు మృతి, ఒకరికి తీవ్ర గాయాలు, ఘటనాస్థలిని పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .



నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందగా, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు.హైదరాబాద్ వైపు ప్రయాణిస్తున్న వెర్నా కారు నంబర్: ఏ పి -09-జ సి ఆర్ -0010 ను వెనుక నుంచి వస్తున్న అర్షియా ట్రావెల్స్ బస్సు నంబర్: ఓ డి -18-క్యూ-6786 ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న కట్ట శ్రీకర్ ప్రసాద్ (62), ఫిల్మ్ ఎడిటర్, హైదరాబాద్, మాలిరెడ్డి విజయలక్ష్మి (40), గృహిణి, మాలిరెడ్డి శ్రియా (17), 9వ తరగతి విద్యార్థిని, మాలిరెడ్డి ప్రభవ్ (12), 7వ తరగతి విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందారు. అదే కారులో ప్రయాణిస్తున్న మాలిరెడ్డి వీర వెంకట నాగ వరప్రసాద్ బాబు (45), బ్యాంక్ మేనేజర్ తీవ్రంగా గాయపడగా, వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు



ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, ప్రమాదానికి సంబంధించిన ఆధారాలను సేకరించారు.ఘటనాస్థలిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ సందర్శించి పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని స్థానిక సీఐతో పాటు సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. పూర్తి వివరాలతో నివేదికను తక్షణమే సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ మరియు సురక్షిత దూరం పాటించకపోవడం వంటి కారణాలు ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ, అప్రమత్తంగా ప్రయాణించి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ప్రతిభ కనబరిచిన కరాటే , మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులకి ప్రశంసలు .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ .నల్గొండ పట్టణంలోని స్థానిక 34వ డివిజన్ వెంకటేశ్వర కాలనీలో ఆదివారం కరాటే శిక్షణ పొందిన విద్యార్థులకు బెల్ట్ ప్రదానోత్సవం, సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ స్థాయిల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కరాటే వంటి యుద్ధకళలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ధైర్యం, ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందిస్తాయని అన్నారు. నేటి పరిస్థితుల్లో ప్రతి విద్యార్థి, ముఖ్యంగా బాలికలు, ఆత్మరక్షణ విద్యను తప్పనిసరిగా నేర్చుకోవాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి కూడా ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.ఉత్సాహవంతమైన ప్రతిభావంతులైన విద్యార్థులు దేశ ఖ్యాతిని ప్రపంచ స్థాయిలో నిలబెట్టేందుకు కూడా ఉపయోగపడతాయని తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్ .ఐ .వీరబాబు మాట్లాడుతూ పిల్లలకి చదువుతో పాటు వ్యక్తిగత క్రమశిక్షణ కూడా పెంచే ఇటువంటి క్రీడలను నేర్చుకునేలా ప్రోత్సహించాలని చెబుతూకరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారికి శిక్షణ అందిస్తున్న కోచ్‌లను అభినందిస్తూ, భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగానాగార్జున కరాటే అకాడమీ మాస్టర్ నాగార్జున మాట్లాడుతూ పిల్లలకి చిన్న వయసు నుంచే తల్లిదండ్రులు ఆత్మరక్షణ మార్షల్ ఆర్ట్స్ వంటి శిక్షణ కార్యక్రమాలలో చేర్పించడానికి ఉత్సాహం చూపించాలని విద్యతోపాటు ఆత్మ రక్షణ విద్యలు కూడా చాలా ముఖ్యమైనదని చెప్పారు, విద్యార్థులకి ఏకాగ్రత , కాన్ఫిడెన్స్ పెరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఇటువంటి క్రీడలలో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కరాటే శిక్షకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, కాలనీ ప్రజలు, క్రీడాభిమానులు పాల్గొని విజేతలను అభినందించారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ కరాటే సెక్రెటరీ నిరసన మెట్ల నాగార్జున , వైస్ ప్రెసిడెంట్ సోములు, కుశాల్ ,రాము , వెంకట్, అవినాష్, స్వాతి, పావని, రేణుక, వివేక్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు

## తల్లాడ మండలం లో.... మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు

సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్





(లోకల్ గైడ్. తల్లాడ.)తల్లాడ మండలం, గొల్లగూడెం గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి వారి ప్రతిష్ట మహోత్సవ పూజా కార్యక్రమంలో భక్తులతో కలిసి పాల్గొన్నారు తల్లాడ మండలం, కేశవ పురం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి ప్రతిష్ట మహోత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు తల్లాడ మండలం, శ్రీ కట్టమైసమ్మ పోతురాజు విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు

## విరసం సభలను అడ్డుకోవడం అప్రజాస్వామిక చర్య.

సీపీఐ(ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీ ఏజెంట్ గా వ్యవహరిస్తోందని సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ పట్టణ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..విప్లవ రచయితల సంఘం (విరసం) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూలై 5న సుందరయ్య విజ్ఞాన కేంద్రం (ఎస్.వి.కే)లోని ఇండోర్ హాల్‌లో ఫాసిజం,అనే అంశంపై జరగాల్సిన సదస్సును పోలీసులు జరగకుండా అడ్డుకోవడం, హాల్ నిర్వాహకులను హెచ్చరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నామని చెప్పుకుంటున్న ఏడవ గ్యారంటీ ప్రజాస్వామ్య పునరుద్దరణ అంశాన్ని విస్మరించి ప్రశ్నించే గొంతుకలను నొక్కివేస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలనలో స్వేచ్ఛ లేదని చెప్పిన కాంగ్రెస్ నేడు అధికారంలో ఉండి చేస్తున్నది ఏమిటని ప్రశ్నించారు. పాలకవర్గాల వర్గస్వభావం మారదని, అందరూ ఒకే చెట్టుకు కాసిన కాయలని పోటీ బడి నిరూపించుకుంటున్నారని ఏద్దేవా చేశారు,తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కొంతమంది మేధావులు, కళాకారులు, రచయితలకు కాంగ్రెస్ ప్రభుత్వంపై కొన్ని భ్రమలు ఉన్నాయని, అందుకే రేవంత్ రెడ్డి ఫాసిజం అంటే ఏమిటో నేడు ఆచరణలో చూపించాడని తెలిపారు. హాల్ లో సమావేశాన్ని నిర్వహించుకునే హక్కును నిరాకరించడం ఆర్టికల్ 19 కి, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం అని, ఈ చర్యను అన్ని వర్గాల ప్రజలకు తీవ్రంగా ఖండించాలని అన్నారు.దేశంలో బీజేపీ మోడీ ప్రభుత్వం ఫాసిస్ట్ చర్యలను వేగవంతం చేశాడని, ప్రజల ఆస్తులను కొల్లగొట్టి కార్పొరేట్ కు దోచిపెడుతున్నాడని అన్నారు. ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ పరం చేస్తున్నడని తెలిపారు. మేధావులను రాజద్రోహం పేరుతో జైళ్లలో నిర్బంధిస్తూ, విప్లవకారులను హత్యలు చేస్తూ ఆదివాసీ, గిరిజన, దళిత, బహుజన, ముస్లిం, మైనార్టీ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. ప్రజా చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ అనుకూల చట్టాలనూ అమల్లోకి తీస్తున్నారని, ఈ విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అనసరిస్తే భవిష్యత్ లో కాంగ్రెస్ పతనానికి కాంగ్రెస్సే కారణమని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏ.ఐ.కే.ఎం.ఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జ్వాల వెంకటేశ్వర్లు, అంబటి చిరంజీవి, జిల్లా ఉపాధ్యక్షులు గజ్జి రవి, వేముల శంకర్, పి.వై.యల్ జిల్లా కార్యదర్శి బి. వి చారి తదితరులు మాట్లాడగా సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ నాయకులు నగేష్,ఎస్. బిక్షం, అయోధ్య, సత్తిరెడ్డి,బొంగరాల నర్సింహా తదితరులు పాల్గొన్నారు .

## ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విస్తృతంగా పర్యటించారు. కల్లూరు మండలంలో.



(లోకల్ గైడ్. కల్లూరు.) సుమారు 15 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి మంత్రి శంకుస్థాపనలు చేశారు

## పాపన్నపేటలో ఎమ్మెల్యే రోహిత్ రావుకు కాంగ్రెస్ నాయకుల పాలాభిషేకం

రూ.22.50 కోట్లతో మంజూరైన మంజీరా రోడ్డుపై హర్షం



మెదక్ ప్రతినిధి జూలై 5 (లోకల్ గైడ్ )మెదక్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు కృషి ఫలితంగా కామారెడ్డి జిల్లా, ధర్మారెడ్డి నుండి మెదక్ జిల్లా,పాపన్నపేట మండలం ముద్దాపూర్ వరకు,వెంకంపల్లి మీదుగా పాపన్నపేట వైపు- మంజీరా నదిపై నూదీ ం చాజూజూతీశ్రీఎష్ట్ర =శ్రీుఎ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.22.50 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఈశుభవార్తతో ఉబ్బితబ్బిబ్బైన పాపన్నపేట మండల నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు,గ్రామ ప్రజలు ఆదివారం రోజు ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు చిత్ర పటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించి, టపాసులు కాల్చి,స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు.ఈసందర్భంగా పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగంపేట నరేందర్ గౌడ్ మాట్లాడుతూ వెంకంపల్లి,ముద్దాపూర్ గ్రామ ప్రజలు గత 20 సంవత్సరాలుగా మేము పడుతున్న బాధను అర్థం చేసుకుని మాకు రోడ్డు సౌకర్యం తెప్పించిన మా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వెల్లడించారు.మారవాణా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన డైనమిక్ లీడర్ మీరేన ని కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ డా.మైనంపల్లి రోహిత్ రావు నాయకత్వంలోనే మెదక్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని,ఆయన ఒక ప్రజా నాయకుడుని కొనియాడారు.ఈకార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్ అప్పా,మాజీ జడ్పీటీసీ ఎల్.మల్లప్ప,కుర్తివాడ, లింగాయి పల్లి సర్పంచ్లు శ్రీధర్,సిద్ధప్ప,నాయకులు పంతులు భూమయ్యా, ఏడు పాయల దేవస్థానం మాజీ చైర్మన్ లు పార్శి నర్సింలు గుప్తా,కే.వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీటీసీ మౌనిక రాజు నాయక్,మాజీ కో- ఆప్షన్ సభ్యులు ఎండీ.గౌస్ పాషా,పాపన్నపేట మాజీ ఉపసర్పంచ్ ఎండీ.ఖలీం, నాయకులు దోసనీ సంగమేశ్వర్,ముశెట్టి కిష్టయ్య, సుంకరి శివయ్య,బెస్త శ్రీశైలం, పిరంగి నారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## 20 వేల పోలీస్ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేయాలి:

ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అనిత ముదిరాజ్



లోకల్ గైడ్ । ఆమనగల్లు, జూలై 5రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పోలీస్ శాఖలో కనీసం 20 వేల పోస్టులతో భారీ నియామక నోటిఫికేషన్ విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అనిత ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ ప్రధాన ద్వారం ఎదుట విద్యార్థి నాయకులతో కలిసి నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం ప్రతిపాదితంగా ఉన్న 5 వేల పోలీస్ ఉద్యోగాల నోటిఫికేషన్ రాష్ట్ర అవసరాలకు ఏమాత్రం సరిపోదని, పోలీస్ శాఖలో ఉన్న అన్ని ఖాళీలను గుర్తించి కనీసం 20 వేల పోస్టులతో సమగ్ర నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు పట్టణానికి చెందిన అనిత ముదిరాజ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు తీవ్రరూపం దాల్చుతోందని, వేలాది మంది యువత ఎన్నో సంవత్సరాలుగా పోలీస్ ఉద్యోగాల కోసం కష్టపడి సిద్ధమవుతూ ఎదురుచూస్తున్నారని తెలిపారు.పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.యువత ఆకాంక్షలను ప్రభుత్వం గౌరవించి, కేవలం 5 వేల పోస్టులకు మాత్రమే పరిమితం కాకుండా 20 వేల పోలీస్ ఉద్యోగాలతో నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో విద్యార్థి నాయకులు, నిరుద్యోగ యువత ప్రతినిధులు, ఏబీవీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు.

## సత్యభామగా శ్రీహారిత.. శ్రీకృష్ణుడిగా షోడశి అలరింపు



కుత్బుల్లాపూర్ జులై 05 (లోకల్ గైడ్ ప్రతినిధి)తెలుగు సాంప్రదాయ నృత్యరూపకాలలో విశిష్ట స్థానాన్ని సంపాదించిన భామాకలాపం ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనలో శ్రీహారిత సత్యభామ పాత్రలో తన అద్భుత అభినయంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయగా, షోడశి శ్రీకృష్ణుడి పాత్రలో తన నాట్య నైపుణ్యంతో ప్రత్యేక ప్రశంసలు అందుకుంది.ఈ ఇద్దరు కళాకారిణులు డా. చింత శివ ఆదినారాయణ గారి శిష్యులు కాగా, భారతి కూచిపూడి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్నారు. అదేవిధంగా వీరు ప్రముఖ నాట్యాచార్యులు డా. పసుమర్తి శేషుబాబు గారి వృత్తిపరమైన మార్గదర్శకత్వంలో మరింత మెరుగైన శిక్షణను అభ్యసిస్తున్నారు.భామాకలాపం ద్వారా సత్యభామ పాత్రలో గర్వం, ప్రేమ, విరహవేదన వంటి భావాలను శ్రీహారిత హృద్యంగా ఆవిష్కరించగా, శ్రీకృష్ణుడి పాత్రలో షోడశి తన భావప్రకటనతో ప్రదర్శనకు జీవం పోశారు.సాంప్రదాయ వేషధారణ, సంగీతం, భావ వ్యక్తీకరణలతో కూడిన ఈ నృత్య ప్రదర్శన తెలుగు సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించింది. కళారసికులు ఈ ప్రదర్శనను అభినందిస్తూ ఇటువంటి కార్యక్రమాలు యువతలో సాంప్రదాయ కళల పట్ల ఆసక్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా ముగియగా, కళాకారిణులకు ఘనాభినందనలు వెల్లువెత్తాయి.

## ఇన్ స్టా మార్ట్ డెలివరీ రైడర్లు తమ సమస్యలను పరిష్కరించాలని ఆందోళన



లోకల్ గైడ్. ఖమ్మం ఖమ్మం నగరంలో పనిచేస్తున్న ఇన్ స్టా మార్ట్ డెలివరీ రైడర్లు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేపట్టారు . కాల్వొడ్డు , జమ్మి బండ , మమత రోడ్డు ప్రాంతాల్లో ఉన్న మూడు ఇన్స్టామార్ట్ స్టోర్ల ఎదుట నిరసన చేపట్టి , కంపెనీ యాజమాన్యం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు . దీని మీద ఆధారపడి సుమారు 200 నుండి 250 మంది వరకు ఉంటారని అన్నారు . పెట్రోల్ భత్యం , ప్రయాణ దూరానికి తగిన పారితోషికం , క్యాన్సిల్ అయిన ఆర్డర్లకు ఫీజు , కొత్త రైడర్ల నియామకం , వర్షాకాల సర్జ్ ఛార్జీలు , స్టోర్లలో తాగునీటి సౌకర్యం , హెల్త్ ఇన్సూరెన్స్ , కస్టమర్ సపోర్ట్ మెరుగుదలతో పాటు ఇతర సమస్యలు ఉన్నాయని టీం లీడర్లు తమ యొక్క విన్నపాన్ని స్టోర్ హెడ్ కు మరియు మేనేజర్ కు తెలియజేసి మా సమస్యలను పరిష్కరించే మార్గం చూడాలని అభ్యర్థించారు . పెట్రోల్ , డీజిల్ , నిత్యవసర సరుకులు పెరిగిపోవడం వల్ల చాలీచాలని జీతాలతో ఉన్నామని మా సమస్యలను అర్థం చేసుకుని సహకరించవలసిందిగా మేనేజ్మెంట్ , స్టోర్ హెడ్ , టీం లీడర్లను కోరారు . ఈ కార్యక్రమంలో యోగి , ప్రవీణ్ కుమార్ , నరేష్ , అశోక్ , వెంకట్ , వీర్ల గోపి , సురేష్ గన్నవరం వెంకట్ మొడుగు వీరబాబు నాగరాజువాసు సైదులు నరేష్ నవీన్కిషోర్ కుమార్ అజయ్ తదితరులు పాల్గొన్నారు

## పదవీ విరమణ అనేది సేవలకు ముగింపు కాదు.. సమాజ సేవకు కొత్త అధ్యాయం

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై 05(లోకల్ గైడ్ న్యూస్):పదవీ విరమణ ఆత్మీయ సదస్సులో పాల్గొన్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిల్పూర్‌లో స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ)గా సేవలందించి పదవీ విరమణ పొందిన జుబేదా హుస్సేన్ సన్మానార్థం ఏర్పాటు చేసిన ఆత్మీయ సదస్సు కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైందని అన్నారు. ఎన్నో సంవత్సరాల పాటు అంకితభావంతో విద్యా సేవలందించి, వేలాది మంది విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించిన జుబేదా హుస్సేన్ సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు.పదవీ విరమణ అనేది సేవలకు ముగింపు కాదని, సమాజానికి తమ అనుభవాన్ని పంచుకుంటూ మరింత సేవ చేసే కొత్త అధ్యాయానికి నాంది అని ఎంపీ కడియం కావ్య అన్నారు. ప్రతి ఒక్కరూ పే బ్యాక్ టు సొసైటీ అనే భావనను అలవర్చుకొని, సమాజానికి తమ వంతు సేవ చేయాలని పిలుపునిచ్చారు. జుబేదా హుస్సేన్ వారి కుటుంబ సభ్యులు తమకు అత్యంత ఆత్మీయులని తెలిపారు.జుబేదా హుస్సేన్ మత సామరస్యానికి ప్రతీకగా ప్రతి ఏడాది వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తూ సామాజిక ఐక్యతను చాటుతున్నారని పేర్కొన్నారు. చరిత్ర కాంగ్రెస్‌ది... భవిష్యత్తు కూడా కాంగ్రెస్‌దే. మనుషులను మనుషులుగా చూసే పార్టీ కాంగ్రెస్ అన్నారు. అయితే బీజేపీ మాత్రం మత రాజకీయాలను ప్రోత్సహిస్తోంది అని ఎంపీ కావ్య విమర్శించారు. అనంతరం జుబేదా హుస్సేన్ ని ఘనంగా సన్మానించి, ఆమెకు శాలువా కప్పి జ్ఞాపిక అందజేశారు. వారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మహమ్మద్ రియాజ్, మైనార్టీ ఎంప్లాయిస్ నేషనల్ ప్రెసిడెంట్ ఫరూఖ్ ఇతర ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ భూమిలో అక్రమ నిర్మాణం, గోడపై నోటీసు అంటించిన దేవాదాయ శాఖ అధికారులు.




లోకల్ గైడ్, రాజేంద్ర నగర్ : రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం అత్తాపూర్ గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయ భూముల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై దేవాదాయ శాఖ అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయానికి చెందిన సర్వే నంబర్లు 72 నుండి 77 వరకు గల స్థలంలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు అక్రమంగా షెడ్డు (భవన నిర్మాణం)



నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ?ఈ విషయమై ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) శ్రీకాంత్ నేతృత్వంలో అధికారులు తనిఖీలు చేపట్టి, సదరు నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాల్సిందిగా ఆదేశిస్తూ శనివారం అక్కడి గోడపై అధికారిక నోటీసును అంటించారు. ? నిర్మాణాలకు సంబంధించిన ఆధారాలు చూపకపోతే క్రిమినల్ కేసులు పెడుతాం...?దేవాదాయ శాఖ జారీ చేసిన నోటీసు (లేఖ సంఖ్య: ఎస్ ఆర్ సి ఎస్ టి /01/2016) ప్రకారం దేవాలయ భూమిలో సాగుతున్న అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలిపి వేయాలని హెచ్చరించారు. అంతేకాకుండా ఆ భూమిపై నిర్మాణదారులు తమకు గల యాజమాన్య హక్కులను రుజువు చేసే చట్టబద్ధమైన పత్రాలను వెంటనే అధికారుల ముందు సమర్పించాల్సి ఉంటుందన్నారు .?నిర్దేశిత గడువులోగా భూమికి సంబంధించిన సరైన పత్రాలను సమర్పించని యెడల ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండానే అక్రమ నిర్మాణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దేవాదాయ చట్టం 30/87 నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కార్యనిర్వహణాధికారి శ్రీకాంత్ తెలిపారు. ?ఈ విషయమై మరిన్ని వివరాలు లేదా సమాచారం కోసం ఆలయ కార్యాలయాన్ని లేదా 9912490641 ఫోన్ నంబరులో సంప్రదించాలన్నారు.

## : మాజీ మండలి చైర్మన్ స్వామి గౌడ్ కు జన్మదీన శుభాకాంక్షలు.



లోకల్ గైడ్, రాజేంద్ర నగర్ : తెలంగాణ రాష్ట్ర మాజీ శాసనమండలి చైర్మన్ కే స్వామి గౌడ్ కు పలువురు టిఆర్ఎస్ నాయకులు శాలువాలు కప్పి పూలమాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనచే కేక్ కట్ చేయించి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఆయన నమ్మిన దేవుడి ఆశీర్వాదంతో నిండు ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలు అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుని వేడుకుంటున్నట్లు బి ఆర్ఎస్ నాయకులు పోరెడ్డి ధర్మ రెడ్డి రెడ్డి , ఎర్రోళ్ల యాదయ్య , నవీన్,శ్రీశైలం,నగేష్,దుర్గేష్,బిఆర్ఎస్వి అధ్యక్షులు గౌతమ్ కట్టేలమండి,సాయితేజ విజయ్, ఆకాష్, నీరజ్ తదితరులు నాయకులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



నారాయణపేట జూలై 5లోకల్ గైడ్,:నారాయణపేటప్రభుత్వ ఉన్నత పాఠశాల మార్కెట్ లైన్ పదోతరగతి 2001-2002 కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం శాసన్ పల్లి రోడ్డు లక్ష్మి బకెట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థిని, విద్యార్థులు ఒకరికొకరు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అంతకుముందు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు జ్ఞాపిక, పూలమాల తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ 2001 2022 సంవత్సరానికి చెందిన ూం౩ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 25 సంవత్సరాలు గడిచిన చాలా చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్, మధుకర్, బస్వరాజ్, దత్తు రావు, గంగాధర్, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఎస్ ఐ ఆర్ పరిశీలించిన ఏ ఎం సి చైర్మన్



**నారాయణపేట జూలై 5:ఎస్ ఐ ఆర్ ప్రకీయ లో భాగంగా ఆదివారం నారాయణపేట మండలం జలాల్పూర్ గ్రామం లో జరుగుతున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని నారాయణ పేట్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివారెడ్డి పరిశీలించారు. ఈకార్యక్రమంలో మరియు మండల్ రెవిన్యూ డిప్యూటీ తహసీల్దార్, సీనియర్ అసిస్టెంట్, జీ పి ఓ గ్రామ సర్పంచ్ మహాలింగప్ప ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి వార్డ్ సభ్యులు తమ్మప్ప బి ఎల్ ఓ లు హైమావతి, సత్యమ్మ గ్రామ ఓటర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు**

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.







లోకల్ గైడ్. మధిరప్రభుత్వ విద్యారంగం బలోపేతమయ్యేలావిద్యా సంస్కరణలు చేపట్టాలి. పింగిలి శ్రీపాల్ రెడ్డిా=ఖ మధిర మండలశాఖ ఆధ్వర్యంలోఘనం గా సీనియర్ నాయకులు షేక్ మదర్ ఉద్యోగం విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మదార్ మధిర మండలం ఖమ్మంపాడు లో స్కూల్ అసిస్టెంట్ హిందీ పండిట్ గా పనిచేస్తూ జూన్ 30 న ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా వారి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం ను మధిర మండల శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు (ఆదివారం) స్థానిక క్లబ్ కాంప్లెక్స్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నల్గొండ -ఖమ్మం -వరంగల్ ఉపాధ్యాయ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పెండింగ్ రద్దు, స్పెషల్ తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధ్యాయ పెండింగ్ సమస్యల ను పరిష్కరిస్తామని చెప్పిన ప్రభుత్వ పెద్దలు మాట నిలబెట్టుకోవాలని కోరారు. రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ ను వెంటనే విడుదల చేయాలని ఆ దిశగా ప్రభుత్వ చర్యలు ఉండాలని పేర్కొన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల నుండి హెల్త్ ప్రీమియం గత రెండు నెలలుగా కట్ చేస్తూ నేటికీ హెల్త్ కార్డులు జారీ చేయకపోవడం శోచనీయమని వెంటనే హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేసారు.ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు, పాఠశాలల కుదింపు తదితర కార్యక్రమాలతో విద్యాసంస్కరణలు చేపట్టిందని విద్యాసంస్కరణల విషయంలో ఉపాధ్యాయ సంఘం నాయకులను మేధావులను విద్యావేత్తలను భాగస్వామ్యం చేయాలని విద్యా సంస్కరణలు ప్రభుత్వ పాఠశాలలు బలహీన పడకుండా ప్రభుత్వ విద్యారంగం బలోపేతమయ్యేలా ఉండాలని పేర్కొన్నారు. షేక్ మదార్ గారు సంఘం పట్ల నిబద్ధతతో పనిచేస్తూ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా, నాయకునిగా మంచి పేరు తెచ్చుకున్నారని మధిర ప్రాంతంలో సంఘ ఎదుగుదలలో వారి తోడ్పాటు అభినందనీయమని పేర్కొన్నారు. మదార్ గారికి ఉద్యోగ విరమణ శు భాకాంక్షలు తెలియజేస్తూ వారి భావి జీవితం సుఖ సంతోషాలతో గడవాలని భవిష్యత్తులో కూడా సంఘ కార్యక్రమాల్లో పాల్గొంటూ సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సోమిరెడ్డి శ్రీనివాసరెడ్డి మధిర మండల విద్యాశాఖాధికారి ధికారి జ౦ మురళీ మోహన్ రావు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కట్టా శేఖర్ రావు, ఆర్ రంగారావుసూర్య పేట జిల్లా అధ్యక్షులు ౨ జితేందర్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు మాజీ జిల్లా అధ్యక్షులు మోత్కూరి మధు, చీకృష్ణమోహన్, యలమద్ది వెంకటేశ్వర్లుఉపాధ్యక్షులు చిత్తలూరి ప్రసాద్,పత్రికా ఉప సంపాదకులు ఖ౨ రమణ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి, విజయ్ అమృత కుమార్, రత్న కుమార్ రాష్ట్ర బాధ్యులు ఐవెంకటేశ్వరరావు,రాయల నరసింహారావు, రెబ్బా శ్రీనివాసరావు జిల్లా బాధ్యులు రవి కుమార్ కొమ్ము శ్రీనివాసరావు, లింగం సతీష్, గుడిపూడి శ్రీనివాసరావు మధిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి పోలే సుధాకర్, తల్లాడ మండల అధ్యక్షులు గోపాల కృష్ణ, చింతకాని మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి వైరా మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెలిసెట్టి నరసింహారావు వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి రాష్ట్ర జిల్లా మండల కార్యవర్గ సభ్యులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఉపాధ్యాయ సంఘ నాయకులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మదర్ గారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.”

# ఇందిరమ్మ ఇళ్ల ను ప్రారంబించిన శివారెడ్డి



నారాయణపేట జూలై 5:నారాయణపేట శాసనసభ్యులు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, జిల్లా మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం నారాయణ పేట్ మండలం లో ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ, నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు, శాసన్ పల్లి, పాతతండా లింఘంపల్లి గ్రామాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి గృహప్రవేశం చేయించారు. కార్యక్రమంలో నారాయణ పేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోట్ల రవీందర్ రెడ్డి , మార్కెట్ డైరెక్టర్ బోయ శరణప్ప, జిల్లా మైనారిటీ నాయకులు గౌస్ ,మాజీ ఎంపీటీసీ జనార్దన్ ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు

# ఎం జీ.పి వి సి జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి విజయ్ కుమార్ ఎన్నిక



నారాయణపేట జూలై 5:నారాయణపేట జిల్లా ఎం జి పి వి సి అధ్యక్షుడుగా కొత్తపల్లి విజయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం రాఘవేంద్ర కలని లో మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు సంగోళ్ల అశోక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశనికి ముఖ్య అతితులుగా నారాయణ పేట జిల్లా మహిళ విభాగం అధ్యక్షులు ముద్దు నవ్య శ్రీ హాజరయ్యారు.అనంతరం ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి ముద్దు నవ్య శ్రీ మాట్లాడుతుఎం జి పి వి సి నీబలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరు కలిసి రావాలి అని పిలుపునిచ్చారు మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు సంగోళ్ల అశోక్ కుమార్ మాట్లాడుతూ మా సంగంలో ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకోని సంఘంలో చేరాలి అని కోరారు అనంతరం అశోక్ విజయ్ కుమార్ ను శాలువా తో ఆహ్వానం చేయడం నవ్య శ్రీ నియామక పత్రం విజయ్ కుమార్ కు అందివ్వడం జరిగింది. అందరు విజయ్ కుమార్ కు అభినందనలు తెలుపుతూ స్వీట్స్ పంచడం జరిగింది అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ అన్ని విధాలుగా సంఘాన్ని ముందుకు నడిపే కార్యచరణలో భాగంగా ముందు ఉంటానని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం జె పి వి సి మక్తల్ అసెంబ్లీ అధ్యక్షుడు సంగోల అశోక్ కుమార్ ఎం జె పి వి సి నారాయణపేట జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ముద్దు నవ్య శ్రీ ఎం జె పి సి కృష్ణ మండల అధ్యక్షుడు గణేష్ ఎం జె పి వి సి మాగనూరు మండల అధ్యక్షులు కుమ్మరి ఆంజనేయులు ఎం జె పి వి సి మక్తల్ మండల అధ్యక్షులు కే అంజప్ప ఎం జె పి వి సి నాయకులు ముడుమాల్ ఓబులేష్ కెవి నరసింహ ఎం జె పి వి సి వ్యవస్థాపక అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి ఉన్న చోటే పేదలకు ఇళ్లు

## హైదరాబాద్‌లో లక్ష ఇందిరమ్మ గృహాలే లక్ష్యం: పొన్నం




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, జూలై 5:-ప్రతి పేద కుటుంబానికి శాశ్వత నివాసం కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పేదలు ఉపాధి పొందుతున్న ప్రాంతాల్లోనే ఇళ్లు నిర్మించి అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని చెప్పారు. హైదరాబాద్‌లో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఆదివారం హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్ర మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యేలు అక్బరుద్దీన్ ఓవైసీ, మాజీద్ హుస్సేన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా సమక్షంలో 361 మంది లబ్ధిదారులకు 2బీహెచ్‌కే గృహాల పట్టాలు, తాళాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గత పదేళ్లుగా గృహాల కోసం ఎదురుచూసిన అర్హుల ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించిందని, సంక్షేమ పథకాల అమలులో ఇకపై జాప్యానికి తావు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు, సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడంతో పాటు వడ్డీ లేని రుణాలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీ ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.హైదరాబాద్‌లోని పాత ప్రభుత్వ గృహ సముదాయాలు, వాంబే హౌసింగ్, జేఎన్ఎన్‌యూఆర్ఎం గృహాలపై సమగ్ర సర్వే నిర్వహించి, నివాసయోగ్యం కాని భవనాల పునర్నిర్మాణానికి కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ మాట్లాడుతూ.. పేదలకు శాశ్వత గృహం కల్పించడం సామాజిక న్యాయానికి నిదర్శనమన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా వివరాల ప్రకారం చాంద్రాయణగుట్టలో 187, నాంపల్లిలో 79, నాచారం కాలనీలో 95 మందికి కలిపి మొత్తం 361 గృహాలను కేటాయించి పట్టాలు, తాళాలు అందజేశారు.




# శేరిలింగంపల్లిలో ఘనంగా టీఆర్ఎస్ జెండా పండుగ

-- జెండా ఆవిష్కరించిన వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్

-- హాజరైన నవీన్ ఆచారి, నేతలు, కార్యకర్తలు




లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'జెండా పండుగ' కార్యక్రమం శేరిలింగంపల్లిలో ఘనంగా జరిగింది. లింగంపల్లి రైతుబజార్ వద్ద వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీఆర్ఎస్ జెండాను ఆయన ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన చంద్రశేఖర్ ప్రసాద్ జెండా ఎగురవేసి కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ స్టేట్ జనరల్ సెక్రటరీ నవీన్ ఆచారి, వాసిలి నివేదిత, నరేష్, కిషోర్, లావణ్య బండారి, విష్ణు చారీ, కవిత, మాధవి, కుమార్ యాదవ్, సందీప్, షేక్ అస్లాం, ప్రవీణ్‌తో పాటు పెద్ద సంఖ్యలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమం ఆద్యంతం జై తెలంగాణ నినాదాలతో సందడిగా సాగింది. అనంతరం చంద్రశేఖర్ ప్రసాద్ మాట్లాడుతూ, కవిత నాయకత్వంలో తెలంగాణ రక్షణ సేన మరింత బలోపేతం అవుతుందని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. జెండా పండుగను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీసుల ఆంక్షలను ఛేదించి కన్నెపల్లి పంప్ హౌస్‌కు కేటీఆర్..

**రేవంత్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజం!గోదావరిలో నీరున్నా రైతులకు ఇవ్వరా?వెంటనే మోటార్లు ఆన్ చేయకపోతే పంప్ హౌస్‌ను ముట్టడిస్తాం:**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక.**



భూపాలపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి):జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కన్నెపల్లి పంప్ హౌస్ సందర్శన ఆదివారం తీవ్ర రాజకీయ ఉత్కంఠకు, ఉద్రిక్తతలకు దారితీసింది. కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన అడుగడుగు ఆంక్షలను, పోలీసుల భారీ బారికేడ్లను ఛేదించుకుంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) తన బృందంతో కలిసి కన్నెపల్లి పంప్ హౌస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రాజెక్టు ప్రస్తుత స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.అడుగడుగునా ఆంక్షలు.. బారికేడ్లను బద్దలుకొట్టిన గులాబీ శ్రేణులు:హైదరాబాద్ నుంచి కన్నెపల్లికి కేటీఆర్ బయలుదేరినప్పటి నుండి పోలీసులు అడ్డుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. జనగామ జిల్లా పెంబర్తి వద్ద భారీ బారికేడ్లు ఏర్పాటు చేసి కాన్వాయ్‌ను నిలిపివేయడంతో కేటీఆర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, బాల్క సుమన్ పోలీసులతో గట్టి వాగ్వాదానికి దిగారు. అనంతరం కార్యకర్తలతో కలిసి బారికేడ్లను తొలగించి ముందుకు సాగారు. రఘునాథ్‌పల్లి టోల్ ప్లాజా వద్ద పోలీసులు లారీలను అడ్డంగా పెట్టినప్పటికీ, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి నేతృత్వంలోని బిఆర్ఎస్ శ్రేణులు వాటిని దాటుకుని కాన్వాయ్‌కి దారి సుగమం చేశారు. కేటీఆర్ పర్యటన నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా పలువురు ముఖ్య నేతలను, కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్టులు మరియు గృహనిర్బంధాలు చేయడం గమనార్హం.



### రైతుల పొలాలు ఎండిపోతుంటే రాజకీయం ఏంటి? -- కేటీఆర్

కన్నెపల్లి పంప్ హౌస్ చేరుకున్న అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో దాదాపు 26 జిల్లాల్లో కరవు తాండవిస్తోందని, రైతుల పొలాలు ఎండిపోతుంటే ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తోందని మండిపడ్డారు. గోదావరిలో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ, వాటిని ఎత్తిపోసి రైతులకు అందించకుండా లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రం పాలు చేయడం ముమ్మాటికీ ప్రభుత్వ చేతకానితనమేనని ధ్వజమెత్తారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిన పనులను పునర్నిర్మించడానికి ఎల్ అండ్ టీ సంస్థ సిద్ధంగా ఉన్నా, గత 31 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రాజకీయ పగతోనే పనులను ఆలస్యం చేస్తూ కాలయాపన చేస్తోందని ఆరోపించారు.

### మోటార్లు ఆన్ చేయకపోతే పంప్ హౌస్ ముట్టడిస్తాం

మేడిగడ్డ బ్యారేజీతో సంబంధం లేకుండా కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లను వెంటనే ఆన్ చేసి, ఎండగడుతున్న రైతుల పొలాలకు నీరు విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు రాబోయే రోజుల్లో వేలాది మంది రైతులతో కలిసి కన్నెపల్లి పంప్ హౌస్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం దిగిరాకపోతే తామే స్వయంగా పంప్ హౌస్‌లోకి చొరబడి మోటార్లను ఆన్ చేస్తామని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో గులాబీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గం లో ఒక్కరికి కూడా కంటి సమస్యలు ఉండొద్దు.

ప్రతి మనిషికి కంటి సమస్యలు లేకుండా చేయించే బాధ్యత నాది.

ఇప్పటివరకు 2325 మందికి ఆపరేషన్ చేయించా.

మీకు నేనున్నా ధైర్యంగా వెళ్లి ఆపరేషన్ చేయించుకొని రండి.

కంటి శస్త్ర చికిత్స కు ఎంపికైన వారికి ఆత్మీయ భరోసా.

15 వ విడత ఉచిత కంటి వైద్య శిబిర ప్రారంభోత్సవంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ .మునుగోడు





నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కూడా కంటి సమస్యలతో బాధపడొద్దని, ప్రతి ఒక్కరికి కంటి సమస్య లేకుండా చేయించే బాధ్యత నాదని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు . తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కంటి సమస్యలతో బాధపడొద్దనే ఆలోచనతో ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టారు.. దాంట్లో భాగంగానే 15వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చౌటుప్పల్ మండలం చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలకు కలిపి చౌటుప్పల్ లో నిర్వహించారు. ఈ 15వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని రిబ్బన్ కటింగ్ చేసి తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రారంభించారు.ఇప్పటివరకు 14 విడతలుగా ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 10444 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 2325 మంది కి కంటి ఆపరేషన్లు పూర్తిచేసి 4557 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. మునుగోడు మండల ప్రజలకు మునుగోడు లో నిర్వహించి న మొదటి విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 216 మందికి, 2వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 108 మందికి, చండూరు మున్సిపాలిటీ ప్రజలకు మునుగోడు లో నిర్వహించిన 3వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 129 మందికి, నాంపల్లి మండలప్రజలకు నాంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన 4వ, విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 229 మందికి, మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన 5వ, విడత కంటి వైద్య శిబిరంలో 171 మందికి, చూండురు మండల ప్రజలకు చండూరు మండలం బంగారి గడ్డలో నిర్వహించిన 6వ, విడత వైద్యశిబిరంలో 198 మందికి, ఘట్టుప్పల్ మండల కేంద్రంలో ఘట్టుప్పల్ మండల ప్రజలకు నిర్వహించిన 7వ విడత వైద్య శిబిరంలో 65 మందికి, నారాయణ్ పూర్ మండలంలో నిర్వహించిన 8 వ, విడత వైద్య శిబిరంలో 132 మందికి, చౌటుప్పల్ మున్సిపాలిటీలో నిర్వహించిన 9వ, విడత వైద్య శిబిరంలో 82 మందికి, చౌటుప్పల్ మండలంలో నిర్వహించిన 10వ, విడత వైద్య శిబిరంలో 160 మందికి, మునుగోడు లో మునుగోడు, ఘట్టుప్పల్ మండలాల ప్రజలకు నిర్వహించిన 11వ, విడత వైద్య శిబిరంలో 257 మందికి, మునుగోడు క్యాంపు కార్యాలయం ఆవరణలో చూండరు మున్సిపాలిటీ చండూరు మండల ప్రజలకు నిర్వహించిన 12 వ, విడత వైద్య శిబిరంలో 223 మందికి, మునుగోడు క్యాంపు కార్యాలయ ఆవరణలో నాంపల్లి మండల ప్రజలకు నిర్వహించిన 13 వ, వైద్య శిబిరంలో 228 మందికి, మరి గూడ మండల కేంద్రంలో మర్రిగూడ మండల ప్రజలకు నిర్వహించిన 14వ విడత వైద్య శిబిరంలో 127 మందికి కంటి ఆపరేషన్లను పూర్తి చేశారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి తల్లి, ప్రతి తండ్రి కి పెద్దకొడుకుగా మారి కంటి శస్త్ర చికిత్సలు చేయిస్తున్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడకుండా ఉండాలని ప్రణాళిక రూపొందించారు. ఆ ప్రణాళికలో భాగంగానే 10 పదివేల మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయించేలా టార్గెట్ పెట్టుకున్నారు. దాంట్లో భాగంగానే ఈరోజు (5-7-2026) న 15వ. విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.ఈవైతే శిబిరంలో 1210 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 208 కి పైగా ఆపరేషన్లకు ఎంపికయ్యారు.తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిరంతర ప్రక్రియగా నిర్వహిస్తామని మునుగోడు శాసనసభ్యులు తెలిపారు.

## తల్లాడ పట్టణంలోని కొత్తగూడెం రూట్లో స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి విగ్రహం వద్ద మూడు రోజుల నుంచి పైపులు లీకేజీ అయి వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీళ్లు.

పట్టించుకోని మిషన్ భగీరథ అధికారులు.

ఆవేదన వ్యక్తం చేస్తున్న ప్రజలు మరియు వ్యాపారస్తులు.





తల్లాడ:లోకల్ గైడ్ :తల్లాడ పట్టణ ప్రజలు మాట్లాడుతూ తల్లాడ పట్టణంలో మిషన్ భగీరథ త్రాగునీరు అనేక చోట్ల పైప్ లైన్ లీకేజీ కారణంగా నీరు వృధాగా పోతుంది. రోడ్డుమీద తిరిగే ప్రజలు మరియు చిన్న కారు వ్యాపారస్తులు నీళ్లు వారి షాపులు ముందు నుంచి పోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారు. జనాలు తిరిగే ప్రాంతంలో నీరు వృధాగా పోవడం వల్ల మోటార్ వాహనాలు స్కిడ్ అయి ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ లీకేజీలను గుర్తించి మరమ్మత్తులను చేపట్టి నీటిని వృధా అరికట్టాలని, నీరు ఉంటేనే భవిష్యత్తు ఉంటుంది ప్రతి నీటి బొట్టును కాపాడుదాం అని సంబంధిత అధికారులను తల్లాడ పట్టణ ప్రజలు కోరడం జరిగింది.

## మిడ్జిల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎండి గౌస్ నియామకం

పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్న నూతన అధ్యక్షుడు

నాయకులు, కార్యకర్తల హర్షం..



మిడ్జిల్ జూలై 5(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మాజీ ఎంపీటీసీ ఎండి గౌస్ నియమితులయ్యారు. పార్టీ అధిష్ఠానం ఆయనపై ఉంచిన నమ్మకానికి తగిన విధంగా పనిచేస్తూ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఎండి గౌస్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన ఆయనకు మండల అధ్యక్ష పదవి దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.మాజీ ఎంపీటీసీగా ప్రజలకు చేరువై పనిచేసిన ఎండి గౌస్‌కు మండల రాజకీయాలపై మంచి అవగాహన ఉందని, ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయిలో మరింత బలోపేతం అవుతుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, కార్యకర్తలను సమన్వయం చేసుకుని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కృషి చేస్తానని ఎండి గౌస్ తెలిపారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, అందరినీ కలుపుకుని ముందుకు సాగుతానని చెప్పారు.ఎండి గౌస్ నియామకంతో మండల కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొన్నట్లు నాయకులు పేర్కొన్నారు. ఆయనకు పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు వేసి అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## మిడ్జిల్‌లో సీఎం రేవంత్ కృతజ్ఞతసభవిజయవంతం

సభను విజయవంతం చేసిన ప్రజలు,నాయకులు,

కార్యకర్తలకు మండల కాంగ్రెస్ నాయకుల కృతజ్ఞతలు



మిడ్జిల్ జూలై 5(లోకల్ గైడ్ ):ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానం 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మిడ్జిల్ మండల కేంద్రంలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కృతజ్ఞత సభను ఘనవిజయం చేసిన ప్రతి ఒక్కరికీ జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌస్ మిడ్జిల్ సర్పంచ్ శంకర్ మిడ్జిల్ మండల కాంగ్రెస్ నాయకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం మిడ్జిల్ మండల పరిధిలోని వాడాల గేట్ సమీపంలో మిడ్జిల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్వాల్ రెడ్డి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు జడ్చర్ల నియోజకవర్గం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు, పార్టీ శ్రేణులు తరలివచ్చి సభను విజయవంతం చేయడం కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు., మిడ్జిల్ మండలం నుంచి జడ్పీటీసీ సభ్యునిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన రేవంత్ రెడ్డి నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎదగడం మండల ప్రజలకు గర్వకారణమని అన్నారు. రెండు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల అండదండలతోనే ఈ స్థాయికి చేరుకున్నారని పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కృతజ్ఞత సభకు విశేష ప్రజాదరణ లభించడం కాంగ్రెస్ పార్టీ బలానికి నిదర్శనమని తెలిపారు.సభ విజయవంతానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన జిల్లా అధికార యంత్రాంగం, పోలీసు శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువజన విభాగం, అనుబంధ సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సేవకులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సభ ఏర్పాట్ల నుంచి ముగింపు వరకు అహర్నిశలు శ్రమించిన ప్రతి ఒక్కరి కృషి మరువలేనిదని కొనియాడారు.అదేవిధంగా కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లిన ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మీడియా సహకారంతో సభ సందేశం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు చేరిందని పేర్కొన్నారు.ప్రజలు చూపిన అపూర్వ ఆదరణ, కార్యకర్తల అంకితభావం కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మరింత బలోపేతం చేసిందని నాయకులు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, మిడ్జిల్ మండల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం కల్పించేలా కృషి కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రమేష్, మండల నాయకులు వెంకయ్య, మల్లికార్జున్ రెడ్డి, సంపత్ కుమార్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## మూడోసారి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్

ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కారం

కరకగూడెం కాంగ్రెస్‌కు మళ్లీ సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ నాయకత్వం

మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నిక.. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్ల ఆశీస్సులు



మణుగూరు : లోకల్ గైడ్ : కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వరుసగా మూడోసారి ఎన్నికైన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆదివారం మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ, తనపై మరోసారి విశ్వాసం ఉంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి, ముఖ్యంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతంతో పాటు మండల ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ కార్యకర్తలకు అండగా ఉంటానని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, వరుసగా మూడోసారి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వానికి -- ప్రజలకు, పార్టీకి -- ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరిస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. కరకగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలతో సమన్వయంగా పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడిని గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించిన ఎస్సై వెంకటేశ్వర్లు



నారాయణపేట జూలలోకల్ గైడ్ ై 5: నారాయణపేట పట్టణంలోని మెయిన్ చౌక్ సెంటర్ వద్ద ఆదివారం ఒక 8 ఏళ్ల బాలుడు తన తల్లిదండ్రుల నుంచి విడిపోయి దారి తెలియక తిరుగుతుండగా, అప్రమత్తమైన ఏఆర్ కానిస్టేబుల్ కనకప్ప బాలుడిని గుర్తించి నారాయణపేట టౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు.పోలీసులు బాలుడిని వివరాలు అడిగినా అతను స్పష్టంగా చెప్పలేకపో వడంతో, బాలుడి ఫోటోను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేశారు. దీంతో ఆ బాలుడు గురుమిట్కల్‌కు చెందిన ఎండి ఆయాన్ అలీ, కుమారుడిగా గుర్తించి వెంటనే బాలుడి తండ్రికి సెల్‌ఫోన్ ద్వారా సమాచారం అందించగా, ఆయన నారాయణపేట టౌన్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని తన కుమారుడిని గుర్తించారు. అనంతరం పోలీసులు బాలుడిని తండ్రికి క్షేమంగా అప్పగించారు.ఈ సందర్భంగా బాలుడిని సురక్షితంగా గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించిన ఏఆర్ కానిస్టేబుల్ కనకప్పను బాలుడి తండ్రి కృతజ్ఞతలు తెలిపాగా, స్థానికులు అభినందించారు. ప్రజలు తమ చిన్నారుల విషయం విలో అప్రమత్తంగా ఉండాలని, పిల్లలను ఒంటరిగా వదిలిపెట్టవద్దని టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు సూచించారు.

## ప్రమాదాల నివారణకు ప్రజల సహకారం అవసరం

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట జూలై 5లోకల్ గైడ్ :జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల సహకారం అత్యంత అవసరమని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. నారాయణపేట జిల్లాలోని జాతీయ రహదారి-167 పై రోడ్డు ప్రమాదాల నివారణ నేపథ్యంలో జిల్లా పోలీసులు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు.రోడ్డు ప్రమాదాలు ఒక కుటుంబానికే కాదు, సమాజానికే తీరని నష్టాన్ని కలిగిస్తాయి. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను తన బాధ్యతగా భావించి పాటించాలి. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరిలో బాధ్యత పెరిగితే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు" అని అన్నారు.జాతీయ రహదారి-167ను కలుపుతున్న గ్రామీణ రోడ్లు, కూడళ్ల వద్ద వాహనదారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. హైవేపైకి వచ్చే ముందు రెండు వైపులా పూర్తిగా పరిశీలించి, ప్రధాన రహదారిపై వెళ్తున్న వాహనాలకు ప్రాధాన్యత ఇచ్చిన తర్వాత మాత్రమే రోడ్డుపైకి రావాలి. తొందరపాటు నిర్ణయాలు, నిర్లక్ష్యం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి" అని పేర్కొన్నారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఐఎస్ఐ ప్రమాణాల హెల్మెట్ ధరించాలి. నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్‌బెల్ట్ ధరించాలి. మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగంగా ప్రయాణించడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలి" అని సూచించారు.జిల్లా పోలీసులు నిత్యం హైవే పెట్రోలింగ్, నాకాబందీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం కొనసాగుతోంది అని, ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించి తమ కుటుంబంతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడే బాధ్యతను నిర్వర్తించాలి. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్- 100, 112కు సమాచారం అందించాలి. ప్రజల సహకారంతో నారాయణపేట జిల్లాను రోడ్డు ప్రమాదాలు తగ్గిన జిల్లాగా తీర్చిదిద్దేందుకు జిల్లా పోలీసులు నిరంతరం కృషి చేస్తారనీ తెలిపారు.

## నేడు పేట జిల్లాలో ఎంపీ డి.కె. అరుణ పర్యటన



నారాయణపేట జూలై 5లోకల్ గైడ్ :నారాయణపేట జిల్లాలో ఈ నెల 6న పాలమూరు ఎంపీ డి కె అరుణ పర్యటిస్తూ వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.ఉదయం 10:30 గంటలకు నారాయణపేట మండలం, బోయిన్‌పల్లి గ్రామంలో సీసీ రోడ్డు ప్రారంభోత్సవం, పాఠశాలకు కంప్యూటర్స్ అందజేస్తారు.ఉదయం 11:00 గంటలకు నారాయణపేట టౌన్ లక్ష్మీ బంకెట్ హాల్ లో జిల్లా బీజేపీ కార్యవర్గ సమావేశంలో పాల్గొంటారు.మధ్యాహ్నం 3:00 గంటలకు నారాయణపేట మండలం, అప్పంపల్లి గ్రామంలో హైమాస్ట్ లైట్ల ప్రారంభిస్తారు.మధ్యాహ్నం 3:30 గంటలకు నారాయణపేట మండలం, కొల్లంపల్లి గ్రామంలో హైమాస్ట్ లైట్లప్రారంభిస్తారు.మధ్యాహ్నం 4:15 గంటలకు ధన్వాడ మండలం, మంత్రోనిపల్లి గ్రామంలో హైమాస్ట్ లైట్లు మరియు సీసీ రోడ్డుప్రారంభిస్తారు.సాయంత్రం 5:00 గంటలకు యెలిగండ్ల గ్రామంలో బీజేపీ పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమావేశంలో పాల్గొంటారు.

## గురుకుల విద్యాసంస్థల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం స్పాట్ అడ్మిషన్లు

నారాయణపేట జూలై 5:మరికల్: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలికలు) మరికల్ ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా సమన్వయ అధికారిణి శ్రీమతి బి. నాగమణి మాల తెలిపారు. మిగిలి ఉన్న ఖాళీలను భర్తీ చేయడానికి జిల్లా స్థాయిలో జూలై 6, 2026 తేదీన ఈ స్పాట్ అడ్మిషన్స్ నిర్వహించ నున్నారు.దీనిలో భాగంగా, నారాయణపేట జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో 5 బాలికల దామరగిద్ద (బాలురు) కళాశాలల్లో ఎం పి సి,బై పి డి గ్రూపులలో ఉన్న ఖాళీల భర్తీ కోసం ప్రవేశాలు జరగనున్నాయి.ఆసక్తి మరియు అర్హత గల విద్యార్థులు జూలై 6వ తేదీన ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ధృవపత్రాల పరిశీలన అనంతరం ఫలితాలను వెల్లడించగలమని తెలిపారు.. మరికల్ గురుకుల క్యాంపస్ లో జరిగే ఈ స్పాట్ కౌన్సెలింగ్ కు నేరుగా హాజరుకావాలని కోరారు..విద్యార్థులు తమ వెంట ఒరిజినల్ సర్టిఫికెట్లు అన్ని ధృవపత్రాల రెండు సెట్ల జిరాక్స్ కాపీలుపదో తరగతి షార్ట్ మెమోబోనఫైడ్ సర్టిఫికెట్ ,స్టడీ సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం,ఆదాయ ధృవీకరణ పత్రం,నివాస ధృవీకరణ పత్రం, సి,విద్యార్థి ఆధార్ తల్లిదండ్రుల ఆధార్ కార్డ్ జిరాక్స్,4 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలువిద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఓటరు జాబితా సవరణపై రాగిడి లక్ష్మారెడ్డి క్షేత్రస్థాయి పరిశీలన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, జూలై 5:-మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని ఘట్‌కేసర్ మున్సిపాలిటీతో పాటు ఘట్‌కేసర్, ఎదులాబాద్, పోచారం ప్రాంతాల్లో కొనసాగుతున్న ప్రత్యేక సంక్షిప్త ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటరు నమోదు, సవరణల ప్రక్రియను సమీక్షించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, బీఎల్ఏలతో మాట్లాడి కార్యక్రమం పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఘట్‌కేసర్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీఎల్ఏల సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఎస్ఐఆర్ ఫారాల పంపిణీ తీరును పరిశీలించిన ఆయన ప్రజలతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అధికారులు, బీఎల్ఏలు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేస్తే ఓటరు జాబితా సవరణ కార్యక్రమం విజయవంతమవుతుందని రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు.

## పాల్వంచలో రూ.14.45 లక్షల విలువైన గంజాయి పట్టివేత.. ఆటో డ్రైవర్ అరెస్ట్



పాల్వంచ, జులై 5 లోకల్ గైడ్, :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ పరిధిలో పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో భారీగా గంజాయి పట్టుబడింది. పాల్వంచలోని ప్రియదర్శిని కాలనీకి చెందిన ఉప్పుగుండ్ల ప్రభాకర్ అనే వ్యక్తి ఒడిశా రాష్ట్రంలోని కలిమెల నుంచి మహబూబాబాద్‌కు ఆటోలో 28.9 కిలోల గంజాయిని తరలిస్తుండగా సంజయ్ నగర్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.14.45 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి రూ.34 వేల నగదు, ఒక సెల్‌ఫోన్, గంజాయి రవాణాకు ఉపయోగించిన ఆటోను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి మరో ఇద్దరు నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## టి ఆర్ ఎస్ లో చేరికలు




నారాయణపేట జూలై 5:లోకల్ గైడ్, దామరిగిద్ద మండలంలో ఆదివారం పార్టీ నాయకులుగోపాల్ నాయక్. రాజు నాయక్ఆధ్వర్యంలో పలువురు టి ఆర్ ఎస్ లోచేరాటు. దామర్ గిద్ద మండలం ముస్తపేట తండా వాసులు పలువురు టి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. వీరందరికి జిల్లా టి ఆర్ ఎస్ అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింహా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాజి ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్,విఠల్ గౌడ్ వారికి కండువా కప్పి స్వాగతించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ టి ఆర్ ఎస్ పటిష్టతకు కృషి చేయాలని కోరారు.

## మిషన్ ఐఫోకస్ సూపర్ సండే వేడుకల్లో డాక్టర్ లక్ష్మణ్ పాల్గొన్నారు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, జూలై 5:- ఉప్పల్ సుజనాలయలో నిర్వహించిన మిషన్ ఐఫోకస్ సూపర్ సండే సెలబ్రేషన్స్ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు, యువత, వివిధ రంగాలకు చెందిన సభ్యులతో ఆయన ఆత్మీయంగా మమేకమై వారి కార్యకలాపాల గురించి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాల పెంపొందింపు, సమాజాభివృద్ధి, దేశ నిర్మాణం వంటి ఉన్నత లక్ష్యాలతో యువతను తీర్చిదిద్దేందుకు మిషన్ ఐఫోకస్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సేవాభావం పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగేందుకు ఇటువంటి వేదికలు ప్రేరణగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. యువత సామాజిక బాధ్యతతో పాటు నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించుకుంటే రాష్ట్రం, దేశం మరింత పురోగతి సాధిస్తుందని చెప్పారు.మిషన్ ఐఫోకస్ సంస్థ యువత సాధికారత కోసం చేస్తున్న సేవలను డాక్టర్ కె. లక్ష్మణ్ ప్రశంసిస్తూ, సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాలనే వారి లక్ష్యం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. సంస్థ చేపడుతున్న ఈ మహత్తర సేవా ప్రయాణం మరింత విస్తరించి, యువతకు దిశానిర్దేశం చేస్తూ దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షిస్తూ, వారి ఉన్నతమైన సేవా లక్ష్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

## 36 ఏళ్ల ప్రజాసేవకు ఘన సత్కారం.. కంగాల భారతికి ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సన్మానం




భద్రాచలం : లోకల్ గైడ్ :భద్రాచలం పట్టణంలోని రాజుపేట కాలనీలో నివాసముంటున్న రెవెన్యూ శాఖ ఉద్యోగిని కంగాల భారతి సుమారు 36 సంవత్సరాలపాటు నిబద్ధత, నిజాయితీతో ప్రజలకు సేవలందించి పదవీ విరమణ పొందిన సందర్భంగా ఆదివారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కంగాల భారతిని శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మూడు దశాబ్దాలకు పైగా ప్రజలకు అంకితభావంతో సేవలందించిన కంగాల భారతి సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల పట్ల బాధ్యతతో విధులు నిర్వర్తించినప్పుడే సమాజాభివృద్ధికి మరింత తోడ్పాటు అందుతుందని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఆమె కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, స్నేహితులు, కాలనీ వాసులు పాల్గొని కంగాల భారతికి అభినందనలు తెలియజేసి, ఆమె సేవలను ప్రశంసించారు.

## విజయ డైరీ రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది - పశుసంవర్ధక మత్స్య, క్రీడాలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి మంత్రి వాకిటి శ్రీహరి.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ):విజయ డైరీ రైతుల సమస్యల పరిష్కానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య, క్రీడాలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిట శ్రీహరి తెలిపారు. ఆదివారం షాద్‌నగర్‌లో విజయ డైరీ పాల ఉత్పత్తిదారుల రైతులతో నిర్వహించిన "తెలంగాణ



రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ (టి జీ డిడి సి ఎఫ్ ) 60వ వార్షికోత్సవ వేడుకలకు మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో ఉందన్నారు. . రైతుల కష్టార్జిత శ్రమతో విజయ డైరీ దేశవ్యాప్తంగా ఐదో స్థానంలో నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు. పాల ఉత్పత్తిదారులకు ప్రస్తుతం అందుతున్న ధరను మరింత మెరుగుపరిచేందుకు, ప్రోత్సాహకాలను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.రైతుల ప్రధాన సమస్యగా ఉన్న బిల్లుల చెల్లింపుల అంశాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్నామని, దీనిపై ఇప్పటికే పలుమార్లు ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ విషయంపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, విజయ డైరీ చైర్మన్ అమిత్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్‌లతో చర్చించినట్లు వెల్లడించారు. అవసరమైతే ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కతో సమావేశమై బిల్లుల సమస్యకు త్వరితగతిన పరిష్కారం తీసుకువస్తామని హామీ ఇచ్చారు.తెలంగాణలో ప్రస్తుతం రోజుకు సుమారు 20 లక్షల లీటర్ల పాలను కొనుగోలు చేస్తున్నామని, భవిష్యత్తులో ఈ పరిమాణాన్ని 22 లక్షల లీటర్లకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందన్నారు. ముందుగా స్థానిక రైతుల పాలకే ప్రాధాన్యం కల్పించి, అవసరమైన మేరకు ఇతర రాష్ట్రాల నుంచి పాల కొనుగోళ్లను తగ్గించే దిశగా చర్యలు చేపడతామని తెలిపారు.కర్ణాటక తరహాలో పాల పరిశ్రమను మరింత బలోపేతం చేసేందుకు సమగ్ర అధ్యయనం జరుగుతోందని, బ్యాంకులతో కలిసి రైతులకు అనుకూలమైన కొత్త పథకాన్ని రూపొందిస్తున్నామని మంత్రి వివరించారు. రైతు భాగస్వామ్యం, బ్యాంకు రుణం, ప్రభుత్వ సబ్సిడీ అంశాలతో కూడిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధమవుతోందని, అది పూర్తయిన వెంటనే షాద్‌నగర్ విజయ డైరీ ప్రాంగణంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి కొత్త పథకాన్ని ప్రకటిస్తామని తెలిపారు.పాడి రైతుల శ్రమ ఎంతో కఠినమైనదని, ప్రతిరోజూ తెల్లవారుజామునే ప్రారంభమయ్యే వారి జీవన విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా అర్థం చేసుకుంటోందన్నారు. రైతుల ఆర్థిక స్థితి మెరుగుపడేలా పాల ఉత్పత్తి పెంపునకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, గేదెలు, ఆవుల కొనుగోలు, పాల ఉత్పత్తి విస్తరణకు అనుకూలమైన ప్రత్యేక పథకాన్ని అమలు చేస్తామని పేర్కొన్నారు.విజయ డైరీ అభివృద్ధి, పాల ఉత్పత్తిదారుల సంక్షేమం ప్రభుత్వ బాధ్యత అని, రైతుల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరించి తెలంగాణలో పాల పరిశ్రమను మరింత బలోపేతం చేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, విజయ డైరీ చైర్మన్ అమిత్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్, వివిధ సంస్థల చైర్మన్లు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## AP EAPCET శ్రీ సూర్య విద్యార్థుల అద్భుత ప్రతిభ : అభినందించిన రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు డాక్టర్ నిమ్మల రామానయుడు.



నరసాపురం నర్సాపురం శ్రీ సూర్య జూనియర్ కళాశాల విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ జూనియర్ లో విజయభేరి మోగించి ప్రభజనం సృష్టించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు డాక్టర్




నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ " నరసాపురం పట్టణంలో శ్రీ సూర్య విద్యా సంస్థలు మంచి విద్యను అందిస్తూ, టాప్ జూనియర్ ర్యాంకులను సాధిస్తూ బెస్ట్ యూనివర్సిటీస్ కి విద్యార్థులను చేరువ చేస్తున్నదని ప్రశంసించారు, శ్రీ సూర్య విద్యాసంస్థలు విద్యార్థులకు విలువైన విద్య తో పాటు ఉన్నత వ్యక్తిత్వం సేవా దృక్పథం అలవరచడంలోనూ పదిమందికి ఆదర్శంగా నిలుస్తున్న ఉన్నత విద్యా సంస్థగా పేరు గడించింది, ఈ సంస్థ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని, విద్యాసంస్థల్లో చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలని కోరుతున్నాను, ర్యాంకుల సాధనలో కృషి చేసిన అధ్యాపకులకు అభినందనలు "అని తెలియజేశారు.2026 లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులు చినమిల్లి మహా శ్రీ మౌనిక 5091 ర్యాంక్, కోలా యశ్వంత్ బాల మణికంఠ 5261 ర్యాంక్, ముచ్చర్ల ధరణి 8225 ర్యాంక్,




వీరవల్లి యామిని శ్రీ విఘ్నేశ్వరి 9071ర్యాంక్, దొంగ సాయి సాహిల్ 11600 ర్యాంక్, పొన్నాడ కీర్తన ప్రమీల 13665 ర్యాంక్, బల్ల మోహన దేవి 15152 ర్యాంక్, సమంతకుర్తి జెస్సిక 15382 ర్యాంక్, కుచ్చెర్లపాటి మౌనిక వీరితోపాటు ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను పుష్పగుచ్చాలతో అభినందించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ ఉ కరస్పాండెంట్ శ్రీ ఘంటసాల బ్రహ్మాజీ గారు, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ూూ కుమార్, శ్రీ బి రామచంద్ర రెడ్డి, డాక్టర్ ఫాజిల్, డాక్టర్ కె. జానకిరామ్, ఎస్. వేణుగోపాల్ , జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## కొయ్యూరులో వృథాగా పోతున్న తాగునీరు.. అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం!



కొయ్యూరు అల్లూరి జిల్లా కొయ్యూరు మండల కేంద్రంలో ప్రజలకు అందాల్సిన విలువైన తాగునీరు నిరంతరం వృథాగా పోతుండడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. మండల కేంద్రంలోని ఓ తాగునీటి కులాయి నుంచి రోజుల తరబడి నీరు నిరంతరంగా పారిపోతుండగా, సంబంధిత అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.పిచ్చి మొక్కలపై నీరు వృథాగా పోయి నేలలో కలిసిపోవడం పరిస్థితి ఎంతకాలంగా కొనసాగుతోందో స్పష్టం చేస్తోంది.ఒకవైపు గ్రామాల్లో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు మంచినీరు ఇలా నిరుపయోగంగా వృథా కావడం బాధాకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీటి సంరక్షణపై ప్రభుత్వాలు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా, క్షేత్రస్థాయిలో అధికారులు మాత్రం కనీస బాధ్యత కూడా నిర్వర్తించడం లేదని ప్రజలు మండిపడుతున్నారు.సంబంధిత గ్రామ పంచాయతీ, గ్రామ జల సరఫరా, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు వెంటనే స్పందించి కులాయినీ బాగుచేసి నీటిని ప్రజల అవసరాలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై ఉన్నతాధికారులు బాధ్యత నిర్ధారించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. నీటి ప్రతి చుక్క అమూల్యమైనదని చెప్పే ప్రభుత్వ యంత్రాంగం, ముందుగా ఇలాంటి వృథాను అరికట్టడంపై దృష్టి సారించాలని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## కొయ్యూరులో గ్రామ మాన్యంపై అక్రమ నిర్మాణాలు ఆపండి.-ఆదివాసి పార్టీ, జేఏసీ సంఘాల హెచ్చరిక



కొయ్యూరుఅల్లూరి జిల్లా కొయ్యూరు మండలంలో గ్రామ మాన్యం భూమిని ఆక్రమించి కోట్ల రూపాయల విలువైన ప్లాట్లుగా విభజించి విక్రయించారని ఆరోపిస్తూ గ్రామస్తులు జిల్లా గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ వ్యవహారంలో సంబంధిత రెవెన్యూ అధికారుల అండదండలతో గిరిజనేతరులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆదివాసి పార్టీ, జిల్లా జేఏసీ సంఘాల నాయకులు ఆరోపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ మాన్యం భూముల్లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అధికారులు చర్యలు తీసుకోకపోతే ఆదివాసి పార్టీ ఆధ్వర్యంలో గిరిజనులతో కలిసి అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని హెచ్చరించారు.ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో రాజకీయ అండతో గిరిజన హక్కులకు విఘాతం కలిగించే చర్యలు జరుగుతున్నాయని, ఇటువంటి పరిణామాలను ఇకపై సహించబోమని స్పష్టం చేశారు. రాజ్యాంగం కల్పించిన ఆదివాసుల హక్కులను పరిరక్షించేందుకు గిరిజనులంతా సంఘటితమై చట్టబద్ధంగా పోరాటం చేస్తామని అల్లూరి జిల్లా జేఏసీ సంఘాల నాయకులు పేర్కొన్నారు.ఈ ఆరోపణలపై సంబంధిత రెవెన్యూ అధికారులు స్పందించి, గ్రామ మాన్యం భూముల స్థితిగతులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గిడ్డి ఈశ్వరిపై తప్పుడు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం-కూటమి నాయకుల హెచ్చరిక



కొయ్యూరు అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం చీడిపాలెం పంచాయతీకి చెందిన మాజీ ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ లోవదేవి చేసిన ఆరోపణలను తెలుగు దేశం పార్టీ, జనసేన నాయకులు తీవ్రంగా ఖండించారు. పాడేరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గిడ్డి ఈశ్వరిపై నిరాధార ఆరోపణలు చేస్తే సహించబోమని హెచ్చరించారు.టీడీపీ యూనిట్ ఇన్‌ఛార్జి లోతా సింహాచలం, జనసేన నాయకులు రొబ్బ ఈశ్వరరావు, కొనకం బాలరాజు మాట్లాడుతూ, లోవదేవి గతంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేసే సమయంలో మృతుల పేర్లతో మస్టర్లు నమోదు చేసి సుమారు రూ.5 లక్షల మేర అవినీతికి పాల్పడినట్లు గ్రామస్తుల ఫిర్యాదు మేరకు అప్పటి ఏపీఓ రాజు, పీడీ సత్యసాయి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విచారణ జరిగిందన్నారు. విచారణలో ఆరోపణలు రుజువు కావడంతో ఆమెను 2012--13 కాలంలో విధుల నుంచి తొలగించారని తెలిపారు.అనంతరం 2014లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లోవదేవి తండ్రి పార్టీ కార్యకర్త కావడంతో, ఆమె కుటుంబానికే చెందిన సుధారాణికి ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం కల్పించడంలో గిడ్డి ఈశ్వరి సహకరించారని పేర్కొన్నారు. అలాంటి నాయకురాలిపైనే ఇప్పుడు విమర్శలు చేయడం సరికాదన్నారు.ఇక 2024లో లోవదేవి తన భర్త ఇంటిపేరుతో "కొప్పు లోవదేవి" పేరున మళ్లీ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోగా, గతంలో అవినీతి ఆరోపణలతో తొలగించబడిన వ్యక్తేనని గ్రామస్తులు పాడేరు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. ఆ ఫిర్యాదు మేరకు ఎంపీడీవో విచారణ నిర్వహించి, గతంలో ఆరోపణలు నిర్ధారణ కావడంతో ఆమె నియామక ప్రక్రియను నిలిపివేసినట్లు వివరించారు.లోవదేవి భర్త కొప్పు రమేష్ వైఎస్సార్‌సీపీ నాయకుడని, అలాంటి పరిస్థితిలో టీడీపీ కార్యకర్తనంటూ ప్రచారం చేస్తూ గిడ్డి ఈశ్వరిపై రాజకీయ ప్రేరేపిత ఆరోపణలు చేయడం సరికాదని కూటమి నాయకులు విమర్శించారు. వాస్తవాలను వక్రీకరిస్తూ వ్యక్తిగతంగా దూషించే ప్రయత్నాలు మానుకోవాలని, ఇకపై ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలకు అన్ని నిజాలు వెల్లడిస్తూ తగిన విధంగా స్పందిస్తామని హెచ్చరించారు.

## నల్లకుంట భూ వివాదంలో విజయ్‌బాబు ప్రమేయం లేదు - నిరాధార ఆరోపణలు సహించం: దిశా కమిటీ సభ్యురాలు యేసుమణి



అశ్వరావుపేట ఆర్సి/ జులై 5 దమ్మపేట మండలం నల్లకుంట గ్రామంలో గత రెండు రోజులుగా కొనసాగుతున్న సర్వే నెంబర్ 273/1 భూ వివాదానికి ఇరిగేషన్ చైర్మన్ మువ్వ విజయ్‌బాబుకు ఎలాంటి



సంబంధం లేదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశా కమిటీ సభ్యురాలు శ్రీమతి యేసుమణి స్పష్టం చేశారు.నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆమె హెచ్చరించారు. కావాలనే కొంతమంది రాజకీయ నాయకులు బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. నిజంగా ఏదైనా ఆధారాలు ఉంటే వాటిని చూపించి మాట్లాడాలని, ఎలాంటి ఆధారాలు లేకుండా ఎదుటి వ్యక్తులపై ఆరోపణలు చేయడం సరైన విధానం కాదని అన్నారు.ఏదైనా అన్యాయం జరిగితే న్యాయస్థానాలను ఆశ్రయించాలని, ఒక వ్యక్తి వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా మాట్లాడటం సరికాదని సూచించారు.విజయ్‌బాబు లంకపల్లి గ్రామంలో తన సొంత భూమిలో ఐదు ఎకరాలను నిరుపేదలకు గృహాలు నిర్మించుకునేందుకు ఉచితంగా ఇచ్చారని గుర్తుచేశారు. అలాంటి వ్యక్తిని కించపరచడం సరికాదని, నిజంగా ఆయన అలాంటి వ్యక్తి అయితే సొంత భూమిని పేదలకు ఇవ్వరని పేర్కొన్నారు. ఒక మనిషి ఎదుగుదలను చూడలేని కొంతమంది రాజకీయ నాయకులు వ్యక్తిగతంగా ఎదుర్కోలేక వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఆధారాలు లేకుండా ఎవరైనా మాట్లాడితే సహించేది లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కక్కిరాల రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణిశ్రీనివాస్, కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి, జమేదార్ బంజర్ సర్పంచ్ నాగభూషణం, ఐఎన్టియుసి నాయకులు రొయ్యల కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాక రమేష్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిల నరసింహారావు, చిన్నంశెట్టి యుగంధర్ రావు, పర్వతనేని ప్రసాద్, మహిళా నాయకులు భారతి, రాజ్యలక్ష్మి మరియు మువ్వ విజయ్‌బాబు అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల ఇంటర్ ప్రవేశాలకు నేడు స్పాట్ కౌన్సిలింగ్.. తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలి..

టిఇపిఏ వ్యవస్థాపకుడు దార మధు



మంథని, జూలై 05 ( పెద్దపల్లి జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాల కోసం మిగిలిన సీట్ల భర్తీకి నేడు జూలై 6 స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఎడ్యుకేషనల్ పేరెంట్స్ అసోసియేషన్ (టిఇపిఏ) వ్యవస్థాపకుడు దార మధు తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లాలోని మంథని, పెద్దపల్లి బాలుర గురుకుల కళాశాలలు, రామగుండం, మల్లాపూర్, నందిమేడారం, గర్రెపల్లి బాలికల గురుకుల కళాశాలల్లో మిగిలిన బైపిసి, ఎంపిసి, సిఇసి, హెచ్ఇసి కోర్సుల సీట్ల భర్తీ కోసం ఈ స్పాట్ కౌన్సిలింగ్‌ను మంథనిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల బాలుర లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టి, అనంతరం కౌన్సిలింగ్ నిర్వహిస్తారని పేర్కొన్నారు. అభ్యర్థులు పదో తరగతి మార్కుల మెమో, ఉత్తీర్ణత ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రాల ఒరిజినల్స్‌తో పాటు రెండు సెట్ల జిరాక్స్ ప్రతులు, విద్యార్థి ఆధార్ కార్డు, తల్లిదండ్రుల ఆధార్ కార్డుల జిరాక్స్ కాపీలు, నాలుగు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో కౌన్సిలింగ్ కేంద్రానికి హాజరు కావాలని దార మధు సూచించారు. ప్రభుత్వ గురుకుల విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య, వసతి, భోజన సౌకర్యాలు అందుబాటులో ఉన్నందున అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నుల పంపిణీ..







చిన్నారుల క్రీడా సామాగ్రి సైతం అందజేత..

జన్మదినం సందర్భంగా వాసవిద

క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ వట్టం రతన్ గుప్తా దాతృత్వం..

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి జులై 5 మక్తల్ పట్టణంలోని సరస్వతీ శిశు మందిర్ పాఠశాల విద్యార్థులకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా నోట్ బుక్స్, పెన్నుల ను ప్రముఖ వ్యాపారవేత్త వట్టం రతన్ కుమార్ గుప్తా పంపిణీ చేశారు. 47వ జన్మదినం సందర్భంగా పాఠశాల విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నోట్ బుక్స్ పెన్నుల తో పాటు... వేలాది రూపాయల విలువ చేసే చిన్నారుల క్రీడా సామాగ్రి ని అందించారు. ప్రతి ఏటా జన్మదినం సందర్భంగా విద్యార్థులకు సేవ చేస్తుంటారని, తాను చదువుకున్న పాఠశాలలో వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వట్టం రతన్ సతీమణి వట్టం అనూష, వట్టం పుష్పవతి, వట్టం నిక్షయ,వట్టం సత్యరవి , కుటుంబ సభ్యులు, వాసవీ క్లబ్ అధ్యక్షుడు హరిక్రిష్ణ, కార్యదర్శి కొత్త ఆంజనేయులు,వనిత క్లబ్ అధ్యక్షురాలు ప్రసన్న,సెక్రెటరీ కౌకుంట్ల నందిని,అంజయ్య ఆచారి, పాఠశాల కమిటీ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ , కార్యదర్శి రవీందర్ , సమితి సభ్యులు చిట్యాల ఆంజనేయులు, ప్రధాన ఉపాధ్యాయుడు కుర్మయ్య, పాఠశాల ఆచార్య మాతాజీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సోషల్ వెల్ఫేర్ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు...

విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే

కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,జూలై 05(లోకల్ గైడ్ న్యూస్):వర్ధన్నపేట నియోజకవర్గం మడికొండలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలను ఆదివారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల పరిసరాల ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో



మధ్యాహ్న భోజనం, విద్యా బోధనపై అడిగి తెలుసుకున్నారు. భోజన శాలలో పాటిస్తున్న ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు అనారోగ్యంపాలు కాకుండా తీసుకుంటున్న జాగ్రత్తలపై విద్యార్థులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు మెడికల్ కిట్స్, మందులు, కనీస అవసరాలు అందుతున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు అందించాల్సిన కనీస వసతులు, భోజనాలను కూడా అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడానికి తల్లిదండ్రులు ముందుకొచ్చేవారు కారని, ప్రస్తుతం సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో సీట్లు దొరికితే చాలని పోటీ పడుతున్నారన్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.జనరల్ నాలెడ్జి, క్రీడలు వంటివాటిలో విద్యార్థులు రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల, డివిజన్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు,అధికారులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ కు ఘన స్వాగతం పలికిన మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్





హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై 05(లోకల్ గైడ్ న్యూస్):తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వరప్రదాయిని కాళేశ్వర ప్రాజెక్ట్ లోని అంతర్భాగమైన కన్నెపల్లి పంప్ హౌజ్ సందర్శనకు విచ్చేసిన భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు కి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ గులాబీ కుటుంబసభ్యులతో కలిసి కోమటిపెల్లి వద్ద ఘన స్వాగతం పలికిన మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్.

# యువత సరికొత్త ఆలోచనలతో వ్యాపార రంగంలో ఎదగాలి.

ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

డి.ఎన్ స్పోర్ట్స్ అండ్ స్టేషనరీ స్టోర్ ని ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.



లోకల్ గైడ్, షాబాద్: యువత సరికొత్త ఆలోచనలతో వ్యాపార రంగంలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. ఉత్తరాస్ పల్లి గ్రామ యువకులు దినేష్ కుమార్ ఏర్పాటు చేసిన డి.ఎన్ స్పోర్ట్స్ అండ్ స్టేషనరీ స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అయన



ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,స్టోర్ యజమాన్యానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారంలో విజయవంతంగా యువత ముందుకు సాగాలని,ఈ సంస్థ స్థానిక ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. యువతకు అవసరమైన క్రీడా సామగ్రి,స్టేషనరీ వస్తువులు ఒకే చోట అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొందుర్గు మాజీ జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ, మహాదేవపూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి,ఉత్తరాస్ పల్లి ఉపసర్పంచ్ హలీం,మాజీ సర్పంచ్ హరినాయక్, యువనాయకులు సంజీవ రెడ్డి, అనుమారి రాజు,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ది అంతా అసత్య ప్రచారమే

మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



నిజామాబాద్ (మోర్తాడ్)జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, జూలై 5: రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా, తక్షణమే కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లు ఆన్ చేసి కాళేశ్వరం జలాలను ఎత్తిపోసి రిజర్వాయర్లు నింపి రైతులకు సాగునీరు ఇవ్వాలని బాల్కొండ శాసనసభ్యులు, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేవలం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఉన్న రాజకీయ కోపంతో, కాళేశ్వరం ప్రాజెక్టును నిరుపయోగంగా మార్చి తెలంగాణ రైతాంగం కడుపు కొట్టొద్దని ఆయన ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హితవు పలికారు.ఆదివారం మోర్తాడ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల మాట్లాడారు.ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది వర్షాలు ముఖం చాటేశాయని, రైతులు ఆకాశం వైపు ఎదురుచూసే దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు లేక ఇప్పటికీ 30 శాతానికి పైగా పంటలు వేయలేని పరిస్థితి ఉందన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు లో కేవలం 15 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉందని, ప్రస్తుతం కేవలం 1100 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో మాత్రమే వస్తోందని ఆయన వివరించారు. ఎస్సారెస్పీ, కాకతీయ కెనాల్, వరద కాలువ, ప్యాకేజీ 21, గుత్ప అలీసాగర్ లిఫ్ట్ ఇతర ఐడిసి లిఫ్ట్ లపై ఆధారపడిన నిజామాబాద్, బాల్కొండ, ఆర్మూర్, నిజామాబాద్ రూరల్,బోధన్ నియోజకవర్గ రైతులు సాగు నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఎగువన గోదావరిలో



నీరు లేకున్నా, ప్రాణహిత నది ద్వారా ప్రస్తుతం లక్ష క్యూసెక్కుల (రోజుకు సుమారు 10 టీఎంసీలు) నీరు మేడిగడ్డ వద్దకు చేరుకుని వృథాగా కిందకు (ఆంధ్రాకు) వెళ్లిపోతోందని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో వృధాగా పోయే జలాలను ఒడిసిపట్టి తెలంగాణ పొలాలను తడపాలనే ఉద్దేశ్యంతోనే కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును డిజైన్ చేశారని ఆయన గుర్తుచేశారు.మేడిగడ్డ బ్యారేజీ వద్ద కేవలం రెండు పిల్లర్లు మాత్రమే కుంగితే, ప్రాజెక్టు మొత్తం పనికిరాకుండా పోయిందనే భ్రమలు కల్పిస్తూ రెండున్నరేళ్లుగా రేవంత్ రెడ్డి ప్రాజెక్టును పడావు పెట్టారని ఆయన మండిపడ్డారు. డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్ కింద ఎల్ అండ్ టీ సంస్థ దాదాపు రూ. 400 కోట్ల సొంత ఖర్చుతో ఉచితంగా మరమ్మతులు చేయడానికి ముందుకొచ్చినా, కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతించకపోవడం వారి కక్ష సాధింపు చర్యలకు నిదర్శనమన్నారు.కాళేశ్వరం ద్వారా నీళ్లిస్తే ఆ ఘనత కేసీఆర్‌కు దక్కుతుందనే ఏకైక దురుద్దేశ్యంతోనే రేవంత్ రెడ్డి నీటిని లిఫ్ట్ చేయడం లేదని ఆరోపించారు. తెలంగాణ రైతులను ఎండబెడుతూ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును సంతోషపెట్టేందుకు, పోలవరం ప్రాజెక్టుకు నీళ్లు పంపుతున్నారని విమర్శించారు. లక్ష క్యూసెక్కుల నీరు వృధాగా పోతున్న వాస్తవాన్ని తెలంగాణ సమాజానికి చూపించడానికి వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను, ఇతర పార్టీ నాయకులను అడుగడుగునా పోలీసులతో అడ్డుకోవడం ప్రభుత్వ పిరికిపంద చర్య అని దుయ్యబట్టారు.మేడిగడ్డ బ్యారేజీ గేట్లతో సంబంధం లేకుండానే, కేవలం పారుతున్న గోదావరి నీటిని లిఫ్ట్ చేసే అవకాశం ఉందని ఎత్తిపోయాలని డిమాండ్ చేశారు. అక్కడి నుండి వరద కాలువ ద్వారా గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసినట్లుగా రివర్స్ పంపింగ్ విధానంలో పోచంపాడు (ఎస్సారెస్పీ) ప్రాజెక్టును నింపి, చెరువులు, కుంటలు అలుగులు పారించి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాజకీయాలు పక్కనపెట్టి రైతుల సంక్షేమం గురించి ఆలోచించాలని రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే హితవు పలికారు.కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్లు కొట్టుకుపోయిందంటూ కాంగ్రెస్ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని వాస్తవానికి కాళేశ్వరం ప్రాజెక్టు అంటే కేవలం ఒక మేడిగడ్డ బ్యారేజీ మాత్రమే కాదని.. అందులో 3 బ్యారేజీలు, 140 టీఎంసీల సామర్థ్యం గల 15 రిజర్వాయర్లు, 21 పంప్ హౌస్‌లు, 19 సబ్‌స్టేషన్లు, 200 కిలోమీటర్లకు పైగా సొరంగ మార్గం, 1500 కిలోమీటర్ల కాలువల వ్యవస్థ ఇమిడి ఉన్నాయని స్పష్టం చేశారు. రూ. 94,000 కోట్లతో నిర్మించిన ఈ ప్రాజెక్టులో రూ. 4,000 కోట్ల విలువైన మేడిగడ్డ బ్యారేజీలో, కేవలం రూ. 400 కోట్ల విలువైన రెండు పిల్లర్లు మాత్రమే కుంగాయని వెల్లడించారు. కేవలం రెండు పిల్లర్ల సాకు చూపి మొత్తం బృహత్తర ప్రాజెక్టును నిరుపయోగంగా మార్చడం దారుణమన్నారు.ఉత్తర తెలంగాణ మరియు బాల్కొండకు జీవనాడిమేడిగడ్డ బ్యారేజీతో ఎలాంటి సంబంధం లేకుండానే నీటిని ఎత్తిపోసే అద్భుతమైన ఇంజనీరింగ్ వ్యవస్థను కేసీఆర్ అప్పుడే సిద్ధం చేసి ఉంచారని ప్రశాంత్ రెడ్డి గుర్తుచేశారు. మేడిగడ్డ బ్యారేజీకి 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లను ఆన్ చేస్తే చాలని, అక్కడ సిద్ధంగా ఉన్న పంపు హౌజ్ బటన్ నొక్కితే ఆయన స్పష్టం చేశారు. తక్షణమే కన్నెపల్లి పంప్ హౌస్ వద్ద మోటార్లు స్టార్ట్ చేసి, అన్నారం, సుందిళ్ల మీదుగా ఎల్లంపల్లికి నీటిని కాళేశ్వరం నీరు నేరుగా అన్నారం, సుందిళ్ల మీదుగా ఎల్లంపల్లికి చేరుతుందన్నారు. ఎల్లంపల్లి ద్వారా వరద కాలువ లోకి నీళ్లు పోసి రివర్స్ పంపింగ్ ద్వారా ఎస్ ఆర్ ఎస్ పి నింపాలన్నారు. మళ్ళీ ఎస్ ఆర్ ఎస్ పి నుండి కాకతీయ, సరస్వతి కాలువల ద్వారా నిజామాబాద్, కరీంనగర్, నల్గొండ, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలకు సాగునీరు అందించవచ్చు అన్నారు. వరద కాలువల ద్వారా నీటిని రివర్స్ పంపింగ్ చేయడం వల్ల నిజామాబాదు జిల్లా బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని కమ్మర్‌పల్లి, మోర్తాడ్, బాల్కొండ మండలాలో, ఎస్సారెస్పి కాకతీయ కాలువ ద్వారా మెండోరా, ఎర్గట్ల మండలాలు, కాళేశ్వరం లో భాగమైన ప్యాకేజి 21 ద్వారా మోర్తాడ్, భీంగల్, వేల్పూర్ మండలాల్లో సుమారు 70 శాతం గ్రామాలకు సాగునీరు అందుతుందని ఎమ్మెల్యే వివరించారు.ఎస్ ఆర్ ఎస్ పి నుండి గుత్ప, అలీసాగర్ ప్రాజెక్టుల కింద ఉన్న నిజామాబాద్ జిల్లాలోని అనేక గ్రామాలకు సాగునీరు అందించవచ్చని తెలిపారు.దేవుళ్ల మీద ఒట్లు పెట్టి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రుణమాఫీ పేరుతో సగం మంది రైతులను దారుణంగా మోసం చేశారని విమర్శించారు. రేవంత్ రెడ్డి దేవుళ్ళ మీద ఓట్టు పెట్టి మాట తప్పినందుకే రాష్ట్రంలో వర్షాలు కురవటం లేదు అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మూసీ సుందరీకరణ, ఫ్యూచర్ సిటీ పేరుతో నిధులు దోచుకోవడం మీద ఉన్న శ్రద్ధ, రైతులకు సాగునీరు అందించడంలో లేదన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో రైతులు వర్షాలు కురవక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి కాళేశ్వరం లో భాగంగా కేసీఆర్ ఇదివరకే కట్టి ఉంచిన కన్నెపల్లి పంప్ హౌస్ తో పాటు, అన్నారం పంపు హౌజ్, సుందిల్లా పంపు హౌజ్,ఎల్లంపల్లి పంపు హౌజ్ ,మూడు కాళేశ్వరం రివర్స్ పంపింగ్ మోటార్లు,ప్యాకేజీ 21 మోటార్లను ఆన్ చేసి రైతులకు సాగునీరు అందించాలని వేముల ప్రశాంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మీకు చేత కాకపోతే కేసీఆర్ కి అప్పజెప్పండి,15 రోజుల్లో నీళ్లు నింపి చూపిస్తాం అని ఎమ్మెల్యే అన్నారు.ఇంకా మూర్ఖంగా వ్యవహరించి మోటార్లు ఆన్ చేయకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో, రైతులందరినీ కలుపుకొని కన్నెపల్లి పంప్ హౌస్, కాళేశ్వరం రివర్స్ పంపింగ్ మోటార్ల బటన్ లను తామే స్వయంగా నొక్కి నీటిని విడుదల చేస్తామని వేముల ప్రశాంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు. ఈ పోరాటంలో రైతులు కలిసి రావాలని విజ్ఞప్తి చేసారు.మీడియా సమావేశంలో నాగంపేట్ శేఖర్ రెడ్డి, కల్లెడ ఏలీయా, నాగధర్ రెడ్డి, బద్దం ప్రవీణ్ రెడ్డి, రాజా పూర్ణనంధం,బద్దం రవి,బద్దం అశోక్, ఆర్మూర్ మహేష్, ఏలేటి రమేష్, బోగా ఆనంద్, పర్శ దేవన్న, పాపాయి పవన్,గోపిడి సత్యనారాయణ, ఏనుగు రాజేశ్వర్, నవీన్, యూసుఫ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధాపూర్ తాండాల సర్పంచులు, గ్రామ ప్రజలతో కలిసి ఎంపీ రఘునందన్ రావును కలిసిన అందే బాబన్న

సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్‌పై పోరాటాన్ని పార్టీలకు అతీతంగా ఉధృతం చేయాలిడంపింగ్ యార్డ్ వల్ల గ్రామాల భవిష్యత్తు, ప్రజల ఆరోగ్యం, పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడే అవకాశంసర్పంచుల విజ్ఞప్తితో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇస్తూ ప్రత్యామ్నాయ చోటును ఏర్పాటు చేయాలని కోరిన :ఎంపీ రఘునందన్ రావు





( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్‌నగర్: సిద్ధాపూర్ గ్రామంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ కొనసాగుతున్న ప్రజా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసే దిశగా అందే బాబన్న ఆధ్వర్యంలో సిద్ధాపూర్ తాండాల సర్పంచులు, గ్రామ ప్రజలు కలిసి ఎంపీ, సీనియర్ అడ్వకేట్ రఘునందన్ రావును మర్యాదపూర్వకంగా కలిసి కోర్టును ఆశ్రయించెందుకు సలహాలు, సూచనలు తీసుకున్నారు.ఈ సందర్భంగా సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ ఏర్పాటును అడ్డుకునేందుకు చట్టపరంగా ఉద్యమాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలి, ప్రజలను మరింత చైతన్యవంతం చేయడం, చట్టపరమైన అవకాశాలను వినియోగించుకోవడం, ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటాన్ని ఉధృతం చేయడం వంటి అంశాలపై ఎంపీ రఘునందన్ రావు నుంచి అందే బాబన్న, సర్పంచులు సలహాలు, సూచనలు పొందారు.ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ...సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ సమస్యను కేవలం ఒక గ్రామ సమస్యగా కాకుండా ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాల సంక్షేమానికి సంబంధించిన కీలక అంశంగా చూడాలని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఏకమై ఉద్యమాన్ని బలోపేతం చేస్తేనే ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని సూచించారు.తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కూడా డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు ఉన్నాయని, అక్కడ కూడా స్థానిక ప్రజలతో కలిసి చట్టబద్ధంగా పోరాటం కొనసాగిస్తున్నామని తెలిపారు. అనంతరం సిద్ధాపూర్ తాండాల సర్పంచుల విజ్ఞప్తి మేరకు ఎంపీ రఘునందన్ రావు రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి గ్రామ ప్రజల ఆందోళనలు, అభ్యంతరాలను డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల పర్యావరణం, భూగర్భ జలాలు, ప్రజల ఆరోగ్యంపై పడే ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇస్తూ ప్రత్యామ్నాయ చోటును ఏర్పాటు చేసేలాచర్యలు చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు.ఈ సమావేశంలో సిద్ధాపూర్ సర్పంచ్ బాసు నాయక్, వై ఎం తండా సర్పంచ్ పి గోవింద్, సిద్ధాపూర్ ఉపసర్పంచ్ యాదయ్య, కుడిచెర్ల తండా రవి నాయక్ ,శివలింగం, పి జైపాల్ , పి శంకర్, పి నాగేష్, ఎన్.గోపాల్, కే మహిపాల్, పి వెంకటేష్, పి సంతోష్, గ్రామ పెద్దలు, ప్రజలు, తదితరు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతులను నిర్బంధిస్తున్న ప్రభుత్వం డా. దాస్యం అభినవ్ భాస్కర్ ని హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై(లోకల్ గైడ్ న్యూస్):భద్రకాళి అమ్మవారి ఆలయంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆలయ శుద్ధి కార్యక్రమానికి వెళ్లకుండా జి డబ్ల్యు ఎం సి 60వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్ ని పోలీసులు ఆయన నివాసంలో హౌస్ అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యక్రమానికి వెళ్లకుండా అడ్డుకోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించే కార్యక్రమాలకు హాజరుకాకుండా నాయకులను నిర్బంధించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వారు విమర్శించారు.

# సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనపై మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన గ్రామస్తులు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )సిద్ధాపూర్ గ్రామంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ మరియు జి.ఓ. నెం. 641 రద్దు చేయాలని కోరుతూ, కాంగ్రెస్ పార్టీ కొత్తూర్ మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంబటి ప్రభాకర్ మరియు ఇతర నాయకులతో కలిసి గ్రామస్థుల ప్రతినిధి బృందం రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసింది.ఈ సందర్భంగా గ్రామస్థులు డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల పర్యావరణం, భూగర్భ జలాలు, వ్యవసాయం, ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. అలాగే ఈ భూములు మొదట పారిశ్రామిక అభివృద్ధి కోసం సేకరించబడినవని, వాటిని తిరిగి అదే ప్రయోజనానికి వినియోగించాలని కోరారు.మంత్రి వాకిటి శ్రీహరి వినతిపత్రాన్ని స్వీకరించి, గ్రామస్థుల ఆందోళనలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం - అభివృద్ధి రెండింటికీ సమ ప్రాధాన్యత..

## రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

## తైక్వాండో క్రీడాకారులకు సర్టిఫికెట్లు పంపిణి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 5: అమేచూర్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని బసవ గార్డెన్‌లో తైక్వాండో క్రీడాకారులకు కలర్ బెల్ట్‌లు మరియు సర్టిఫికెట్ల పంపిణీ చేశారు . ఈ కార్యక్రమాన్ని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, కోచ్ మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.బెల్ట్ ప్రమోషన్



పరీక్షల్లో అర్హత సాధించిన సుమారు 150 మంది విద్యార్థులకు వివిధ స్థాయిల కలర్ బెల్ట్‌లు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమేచూర్ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు బసవ లక్ష్మీనరసయ్య , నిజామాబాద్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య , జిల్లా యువజన మరియు క్రీడల అధికారి పవన్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు అభినందనీయులని పేర్కొన్నారు. క్రీడలు పిల్లల్లో శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ప్రతిరోజూ క్రీడా మైదానంలో సాధన చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలితో పాటు విద్యా రంగంలో కూడా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సూచించారు.మొబైల్ ఫోన్లు, టెలివిజన్ మరియు ఇతర డిజిటల్ వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల్లో పాల్గొనడం ద్వారా పిల్లల భవిష్యత్తు మరింత ఉజ్వలంగా మారుతుందని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులకు సూచించారు.జిల్లాలో తైక్వాండో క్రీడాభివృద్ధికి విశేష కృషి చేస్తూ యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తున్న అమేచూర్ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు బసవ లక్ష్మీనరసయ్య సేవలను కోచ్ మనోజ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కోచ్‌లు గంగాధర్, నాగరాజ్, శివకుమార్, నితిన్, సిద్ధార్థ, గోపీకృష్ణ పాల్గొని విద్యార్థులకు బెల్ట్‌లు, సర్టిఫికెట్లు అందజేశారు. క్రీడాకారులు, తల్లిదండ్రులు, క్రీడాభిమానులు మరియు పలువురు ప్రముఖులు అధిక సంఖ్యలో హాజరయ్యారు .

## 14వ వార్డులో ఊరు పోచమ్మ విగ్రహ పున ప్రతిష్టాపన.



(బెల్లంపల్లి లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కన్నాలబస్తీ14వార్డులో నూతనంగా ఊరు పోచమ్మ అమ్మవారి విగ్రహ పున ప్రతిష్టాపనకు కాంగ్రెస్ టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి హాజరై శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.విగ్రహ ప్రతిష్టాపనలో అమ్మవారి ఆశీస్సులు తీసుకొని బెల్లంపల్లి నియోజవర్గ ప్రజలు ఆరోగ్యంగా,సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో బండి లక్ష్మణ్,సాయి బస్తీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండీ డాక్టర్ కె. భరత్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు



ఖమ్మం: (లోకల్ గైడ్ స్టాపర్) జూలై 5,ప్రశాంతి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ఎండీ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ కె. భరత్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మన గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, కొనిజర్ల మండల మాజీ వైస్ ఎంపీపీ శ్రీ తాళ్లూరి చిన్న పుల్లయ్య , అలాగే టీ ఐ ఎన్ జి ఓ ఖమ్మం జిల్లా ఫోరం ఆర్గనైజింగ్ సెక్రటరీ, పెద్దగోపతి గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యులు ఎస్.కే. బీబు సాహెబ్ డాక్టర్ భరత్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డాక్టర్ భరత్ బాబు వైద్య రంగంలో విశిష్ట సేవలందిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో మరింత ఆరోగ్యం, ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.డాక్టర్ భరత్ బాబు తమకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## షాద్ నగర్ ముఖ్య కూడలి విస్తరణకు సహకరించండి

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

అందరూ కలిసి రావాలని విజ్ఞప్తి



( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం ముఖ్య కూడలి విస్తరణకు పార్టీలో పతీతంగా అందరూ సహకరించాల్సిన అవసరం ఉందని స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కోరారు. ఆదివారం షాద్ నగర్ ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. షాద్ నగర్ ముఖ్య కూడలి విస్తరణ కోసం చాలాకాలంగా ఈ అంశాన్ని అధికారులు పరిశీలిస్తున్నారని ప్రజల రవాణా సౌకర్యార్థం చౌరస్తాను విస్తరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. చౌరస్తా విస్తరణ జరిగితే పట్టణ ముఖచిత్రం మారబోతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో చౌరస్తా విస్తరణకు సంబంధించి ఆయా పార్టీ నాయకులతో క్యాంపు కార్యాలయంలో సమావేశమైన సందర్భాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. పట్టణ అభివృద్ధికి తలమానికమైన చౌరస్తా విస్తరణ కార్యక్రమానికి మరోసారి ప్రతిపక్ష నాయకులతో ఇతర విపక్ష నాయకులతో మేధావులతో సంఘాలతో కలిసి సమావేశం ఏర్పాటు చేస్తానని చౌరస్తా విస్తరణ మంకోసం అందరూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇక విస్తరణ విషయంలో ఎవరికి ఏ అనుమానాలు అవసరం లేదని ప్రజల సహకారం అందరి సూచనల మేరకే విస్తరణ కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు..

రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు

కల్లూరు మండలంలో 15 కోట్ల వ్యయం తో నిర్మించనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



ఖమ్మం/ కల్లూరు జూలై 05:లోకల్ గైడ్ :ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్ళు లలోనె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమ ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.ఆదివారం సత్తుపల్లి నియోజకవర్గంలో మంత్రి విస్తృతంగా పర్యటించారు. ముందుగా కల్లూరు మండలం చిన్నకోరుకొండ గ్రామంలో రూ.5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం చేపడుతున్న చిన్నకోరుకొండి - కిష్టారం మరియు వైరా - నెమలి రహదారులు మధ్య ఉన్న లింక్ రోడ్ కు, తర్వాత రూ. 6కోట్ల 30లక్షల వ్యయంతో లోకవరం పెనుబల్లి రహదారి పై హైలెవల్ బ్రిడ్జి పనులకు ఆనతరం నగరాభివృద్ధి లో భాగంగా కల్లూరు ప్రధాన రహదారి లో రూ.93 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు, అలాగే తిరువూరు ఎక్స్ రోడ్ కల్లూరు జంక్షన్ వద్ద రూ.8కోట్ల 60 లక్షల అంచనా వ్యయంతో ఖమ్మం నుండి అశ్వరావు పేట జాతీయ రహదారి జంక్షన్ అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల విశ్వాసంతో ఏర్పడిన ఈ ప్రభుత్వం పేదల సంక్షేమం, మహిళల సాధికారత, రైతుల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తోందన్నారు. ప్రజలు అందించిన ఆశీస్సులు, దీవెనల వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మాత్రమే కాకుండా, చెప్పని అనేక సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజల ఇంటి ముంగిటకు తీసుకెళ్తోందని మంత్రి తెలిపారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా పాలన కొనసాగుతోందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి అర్హత కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, గతంలో పేదలకు అందని సన్న బియ్యాన్ని ఇప్పుడు రేషన్ ద్వారా పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. పదేళ్లుగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వని పరిస్థితిని మార్చి అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు.పేదల చిరకాల స్వప్నమైన సొంత ఇంటిని సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి సుమారు 3,500 ఇళ్లు, రెండో విడతలో మరో 2,000 ఇళ్లు మంజూరు చేశామని, అనంతరం కూడా దశలవారీగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు అందజేస్తామని స్పష్టం చేశారు.రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ, రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ అమలు చేశామని తెలిపారు. రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతుల ఖాతాల్లో తొలి విడతగా రూ.6 వేల చొప్పున టిగ్..టిగ్ అనె మెసేజ్ ద్వారా జమ అవుతున్నాయని, రెండు మూడు రోజుల్లో పూర్తిగా అందరికీ జమ అవుతాయని వెల్లడించారు. రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, సన్న ధాన్యం సాగు చేసిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 ప్రోత్సాహకం అందిస్తున్నామని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే దిశగా ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.తాను కల్లూరు మండలంలో పుట్టి పెరిగిన వ్యక్తినని, పాలేరు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ సత్తుపల్లి నియోజకవర్గం కూడా తన సొంత ప్రాంతమేనని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తానని, ఇప్పటికే సుమారు రూ.15 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశామని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి పాలన సాగిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ రూ.15 కోట్ల పనులతోనే అభివృద్ధి ఆగిపోదని, కొత్త మున్సిపాలిటీ అవసరాలను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో మరిన్ని నిధులు కేటాయించి ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు.పేదల అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సతీష్ ఘడ్ బస్ లో గుడుంబాను పట్టుకున్న పేరూరు ఎస్సై కృష్ణప్రసాద్..



వాజేడు లోకల్ గైడ్ ప్రతినిధి :- అధికారుల ఉత్తర్వు మేరకు పేరూరుఎస్సై కృష్ణప్రసాద్ తన సిబ్బందితో టేకులగూడెం గ్రామ శివారులో జాతీయ రహదారి -163 రోడ్డు పైన వాహనాలు తనిఖీ చేయు చుండగా ఛత్తీస్ ఘడ్ వైపు నుండి టేకులగూడెం వైపు వస్తున్న సీజీ 17ఖా-7002 బస్సు మమ్ములను చూసి కొంత దూరములో ఆపి అనుమాన స్పదంగా కనబడడముతో వెంటనే ఎస్సై జి కృష్ణప్రసాద్ తన సిబ్బందితో బస్సు వద్దకు వెళ్లి బస్సులో తనిఖీ చేయగా బస్సు డిక్కీలో మూడు బస్తాలలో ప్యాక్ చేసి ప్రభుత్వం చే నిషేధించబడిన గుడుంబా ఉండటం తో ఇట్టి గుడంబాను పరిశీలించి చూడగా 210 లీటర్లు , ఇట్టి గుడాంబే విలువ సుమారు 84,000 విలువ ఉందని అంచనా వేయడం జరిగింది , ఇట్టి నిషేధిత గుడంబాను ఛత్తీస్ ఘడ్ నుండి 1. జనగం రమణ భర్త వెంకటి , 43 సంశ్రీశ్రీలు , కులం : నేతకాని నిశ్రీశ్రీ ధర్మారం 2. కావేరి జయ భర్త సమ్మయ్య, 37 సం లు , . అయ్యవారి పేట గ్రామం సతీష్ ఘడ్ నుండి వచ్చే ను ఎన్నిక చేసి బస్సు డ్రైవర్ ఉమేష్ కుమార్ యాదవ్ మరియు క్లినర్ రమేష్ గౌడ్ ల సహాయముతో తరలిస్తున్నారని తెలిసింది.ఈ సందర్భంగా పేరూరు ఎస్సై . కృష్ణప్రసాద్ మాట్లాడుతూ గుడుంబా తయారు చేసిన లేదా దాన్ని రవాణా చేసిన వారు ఎవ్వరిని వొదిలే ప్రసక్తి లేదని చట్ట పరంగా చర్యలు కటినంగా ఉంటాయి అని అక్రమ కార్య కలపాలకు పాల్పడ వద్దని హెచ్చరించారు. ఇట్టి గుడంబాను తరలిస్తున్న వారికి సహకరించిన అట్టి వ్యక్తుల పై కేసు నమోదు చేసుకొని బస్సు తో పాటు గుడుంబని స్వాధీన పరుచుకొని దర్యాప్తు ప్రారంభించనైనదని పేరూరు ఎసై జి కృష్ణప్రసాద్ తెలిపినారు.

## .ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ

ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ పతాకం ఎగరవేయాలి..

విద్య, విజ్ఞానం, నైపుణ్యంతో మాదిగ యువత అన్ని రంగాల్లో రాణించాలి



( లోకల్ గైడ్ షాద్ నగర్ )సమాజ హితమే ఎమ్మార్పీఎస్ ఉద్యమ తత్వమని, జూలై 7న జరగనున్న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ రాగల్ల ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు. షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహా మాదిగ అధ్యక్షతన నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ ఎస్సీ వర్గీకరణ సాధించడమే కాకుండా, సమాజంలోని పీడిత వర్గాల సంక్షేమం కోసం మూడు దశాబ్దాలుగా నిరంతర పోరాటం సాగించిందని ఆయన అన్నారు. ఎమ్మార్పీఎస్ జెండాను ప్రతి గ్రామంలో ఎగరవేసి ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.మాదిగలు విద్య, విజ్ఞానం, నైపుణ్యం, సృజనాత్మకతలను ఆయుధాలుగా చేసుకుని అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు కావడం ఎమ్మార్పీఎస్ ఉద్యమ విజయానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ విజయం ప్రజల సహకారం, ఉద్యమకారుల త్యాగాల ఫలితమని తెలిపారు.దేశంలో ఎన్నో కుల ఉద్యమాలు ప్రారంభమైనప్పటికీ లక్ష్యం సాధించే వరకు నిలబడలేకపోయాయని, అయితే ఎమ్మార్పీఎస్ మాత్రమే లక్ష్యాన్ని చేరుకొని సజీవ ఉద్యమంగా కొనసాగుతోందని అన్నారు. గాంధీ స్వాతంత్ర్య ఉద్యమం, అంబేద్కర్ ఆత్మగౌరవ ఉద్యమం తర్వాత దేశంలో బలమైన సామాజిక ఉద్యమంగా ఎమ్మార్పీఎస్ నిలిచిందని కొనియాడారు.జూలై 7 ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవమే కాకుండా సంస్థ వ్యవస్థాపకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం కూడా కావడంతో రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా వేడుకలు నిర్వహించాలని కోరారు. పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థులను సన్మానించి విద్యపై మరింత చైతన్యం కల్పించాలని సూచించారు.తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, కులగణన సర్వేలో మాదిగలు అత్యధిక పేదరికం, భూమిలేని కుటుంబాలు, రోజువారీ కూలీలుగా ఉన్న వర్గంగా తేలిందని పేర్కొంటూ, ఈ పరిస్థితిని మార్చేందుకు రాజకీయాలకు అతీతంగా మాదిగ సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలు లేని సమాజ నిర్మాణమే ఎమ్మార్పీఎస్ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు నాగభూషణ్ మాదిగ, కేశంపేట మండల అధ్యక్షుడు చిర్ర శీను మాదిగ, నందిగామ మండల ఇన్‌చార్జ్ చెన్నగల్ల అశోక్ మాదిగ, నియోజకవర్గ నాయకుడు బొబ్బిలి పాండు మాదిగ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రోళ్ల సురేష్ మాదిగ, కడుమూరు సాయి మాదిగ, సంగం శీను మాదిగ, చింతగూడెం శివ మాదిగ, జాంగారి రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు..

## యూనియన్ బ్యాంకు ఖాతాదారులకు 50లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)సింగరేణి వ్యాప్తంగా యూనియన్ బ్యాంక్ లలో ఇతర బ్యాంకులలో ఖాతాలు కలిగి ఉన్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కూడా 50లక్షల నుండి 30లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా తెలంగాణ సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమావేశం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్,పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీ కృష్ణ,సింగరేణి సిఎండి,డైరెక్టర్ పా లకు విజ్ఞప్తి చేశారు.సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఎస్ బి ఐ బ్యాంకు ఖాతాదారుల మాదిరిగానే యూనియన్ బ్యాంకు ఇతర బ్యాంకులలో వేలాది మంది సింగరేణి విశ్రాంత ఉద్యోగులు ఖాతాలు కలిగి ఉన్నారని వారికి కూడా 50లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించినట్టయితే వారి కుటుంబాలను కూడా ఆదుకున్న వారవుతారని అన్నారు.ఈ సమావేశంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య,ఉపాధ్యక్షులు గంగయ్య,ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య,గౌరవ అధ్యక్షులు రాళ్ళబండి రాజన్న,కార్యదర్శి పోతరాజుల చంద్రయ్య,నాయకులు మునిశెట్టి ధర్మారావు,ఎం రాంబాబు,ఎల్ లచ్చన్న,ఎ రామన్న,చల్లా రాజిరెడ్డి,ఎల్ శంకర్ రావు,పి నారాయణ,గూడ శంకర్,శషాంక్ రావు,జి బక్కయ్య,ఎం రాజేశ్వర్ రావు,ఎస్ భూమన్న తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు పింఛను,ఇళ్లు ఎంతో అవసరం... హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

అబిడ్స్ తెలంగాణ సరస్వతి పరిషత్ ఆడిటోరియంలో టీ.జే .ఎ. రాష్ట్ర అధ్యక్షుడు కే వి రమణారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి.రాష్ట్ర జర్నలిస్టుల కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు




కుత్బుల్లాపూర్ జులై 05 (లోకల్ గైడ్ ప్రతినిధి)జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు, మీడియా యాజమాన్యాలు, పాత్రికేయ సంఘాలు సమన్వయంతో పనిచేయాలని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని అబిడ్స్ లో గల తెలంగాణ సారాస్వత పరిషత్ ఆడిటోరియంలో టీ.జే .ఏ. రాష్ట్ర అధ్యక్షుడు కే వి రమణారావు అధ్యక్షతన జరిగినరాష్ట్ర జర్నలిస్టుల కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.నిజాయితీ, నిబద్ధతతో వార్తలను ప్రజలకు అందించే పాత్రికేయుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా జర్నలిస్టులు తమ నైపుణ్యాలను మరింత పెంపొందించుకోవాలని సూచించారు. జర్నలిస్టులకు ఆరోగ్య బీమా, గృహ వసతి, పెన్షన్, ప్రమాద బీమా వంటి సంక్షేమ పథకాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించాలని కోరారు.రైల్వే పాసుల పునరుద్ధరణ అంశాన్ని మళ్లీ కేంద్రం దృష్టికి తీసుకెళ్తా...జర్నలిస్టులకు గతంలో అమలులో ఉన్న రైల్వే ప్రయాణ రాయితీ పాసుల పునరుద్ధరణ అంశాన్ని మరోసారి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ హామీ ఇచ్చారు. రాష్ట్ర జర్నలిస్టుల కార్యవర్గ సమావేశంలో మాట్లాడిన ఆయన, ఈ అంశాన్ని గతంలోనూ కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు గుర్తు చేశారు. జర్నలిస్టుల వృత్తిపరమైన అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైల్వే పాసులసౌకర్యాన్నిపునరుద్ధరించాలని మరోసారి కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తానని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, వారి వృత్తిపరమైన సౌకర్యాల కోసం తనవంతు కృషి కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన జర్నలిస్టు ప్రతినిధులు తమ సమస్యలు, సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు సంక్షేమ కార్యక్రమాల అమలుకు సంఘటితంగా కృషి చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర టీజెఏ అడ్వయిజరి కమిటీ చైర్మెన్ ఉప్పల లక్ష్మణ్ మాట్లాడుతూ... టి జే ఏ కు ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిందని, అన్ని జిల్లాలో అక్రిడిటేషన్ కమిటీలు వేశామని, డిఎంఏసీ. కమిటీలు జిల్లాలో టి జే ఏ సభ్యత్వం పెంచాలన్నారు. టి జే ఏ ను ప్రభుత్వం గుర్తించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. టీ జే ఏ రాష్ట్ర అధ్యక్షుడు కే.వి. రమణారావు మాట్లాడుతూ 12 సంవత్సరాల పోరాటం ఫలించి కాంగ్రెస్ ప్రభుత్వం టీ జే ఏ కు అక్రిడేషన్ కమిటీలలో స్థానం కల్పించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు వివిధ జిల్లాలనుండి వచ్చిన జర్నలిస్టులతో మాట్లాడి వారి సమస్యలపై పరిష్కార దిశగా పని చేస్తామని తెలిపారు. రాష్ట్ర అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ వచ్చేలా చేస్తున్నాం అన్నారు. సమిష్టి కృషి వల్ల ప్రభుత్వం టి జే ఏ ను గుర్తించిందన్నారు. జిల్లాలో జర్నలిస్టుల సమస్యలను తమ దృష్టికి తేవాలన్నారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీల సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎన్ యూ జే (ఐ) కృషి చేస్తుందని ఎన్ యూ జే (ఐ) జాతీయ ఉపాధ్యక్షుడు ఉక్కల్కర్ రాజేందర్ నాథ్ మాట్లాడుతూ అన్నారు. జర్నలిస్ట్ రైల్వే పాస్ ల గురించి పలుమార్లు కేంద్రం మంత్రుల దృష్టికి తీసుకెళ్ళాం అన్నారు. టి జే ఏ అక్రిడిటేషన్ జిల్లా కమిటీలకు పలు సూచనలు చేసారు. టి జే ఏ కు తెలంగాణ ప్రభుత్వం గుర్తింపు ఇచ్చినందుకు సీఎం.రేవంత్ రెడ్డి కి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, టి జే ఏ కు ప్రభుత్వ గుర్తింపు కోసం సహకారం అంధుబచిన హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కు కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ నిజమోద్దీన్ మాట్లాడుతూ...జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి ఉంటుందన్నారు. తెలంగాణ తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్. ఏ ఎస్ రావు జర్నలిస్తుల సంక్షేమం పై మాట్లాడారు. ఈ సమావేశంలో ఎన్ యూ జే (ఐ )కార్యవర్గ సభ్యుడు ధన్నారపు రాజలింగం, టిజేఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరీ, టి జేఏ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడు ఖాసీం, కార్యదర్శి నాగస్వామి, కోశాధికారి ఖలీల్ అహ్మద్, టి జే ఏ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు చింతల నీలకంతం, పలు జిల్లాల డిస్ట్రిక్ట్ అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొన్నారు.పూర్వ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను సన్మానిస్తున్న ఉప్పల లక్ష్మణ్, రమణారావు, రాజేందర్ నాథ్

# హనుమకొండ కిషన్‌పురలో ఘనంగా ఐస్‌క్రీమ్ పార్లర్ ప్రారంభం

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై 05(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, ఆదివారం రోజున కిషన్‌పురలో నూతనంగా ఏర్పాటు చేసిన వ్యాపిల్ ఐస్‌క్రీమ్ పార్లర్‌ను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. వ్యాపార రంగంలో అడుగుపెట్టిన యాజమాన్యానికి ఏల్ ఐ సీ ప్రసాద్ కు అభినందనలు తెలియజేస్తూ, వ్యాపారంలో అభివృద్ధి సాధించి మరెందరికో ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆకాంక్షించారు. ప్రొప్రైటర్ ఎల్ఐసి ప్రసాద్ మాట్లాడుతూ మా దగ్గర వెరైటీ హంగులతో ఐస్ క్రీం ఏర్పాటు చేయడం జరుగుతుంది, స్వచ్ఛతకు, నాణ్యతకు, మారుపేరుగా నిలిచే వెరైటీలు దొరుకుతాయి అన్నారు ఈ సదవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సత్యనారాయణ, శ్రేయోభిలాషులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్ ను కలసిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై 05(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,కాజీపేటలోని రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లను పరిశీలించేందుకు వచ్చిన రైల్వే బోర్డు చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సతీష్ కుమార్‌ను ఆదివారం కాజీపేట రైల్వే స్టేషన్‌లో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి జిల్లా యంత్రాంగం తరపున ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం కాజీపేట ప్రాంతంలో కొనసాగుతున్న రైల్వే అభివృద్ధి కార్యక్రమాలు, రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ల ప్రగతి, మౌలిక వసతుల విస్తరణకు సంబంధించిన అంశాలపై సంక్షిప్తంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో రైల్వే శాఖకు చెందిన ఉన్నతాధికారులు, ఆర్డీఓ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.


# బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కన్నెపల్లి వద్ద లక్ష క్యూసెక్కుల నీళ్లు వృథాగా పోతుంటే ఎగువన ఉన్న రిజర్వాయర్లన్ని నోరెళ్లబెట్టి చూస్తున్నయని బిఆర్ఎస్ నాయకులు అన్నారు.రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరిని ప్రజలకు తెలియజేయడానికిబిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కన్నెపల్లి పంప్ హౌస్ వద్దకు వస్తున్న సందర్భంగా ఆయనకు మద్దతుగా వెళుతున్న స్థానిక బిఆర్ఎస్ నాయకులను మంచిర్యాల ఎస్ఐ రమేష్,సిబ్బంది ముందస్తు అరెస్ట్ చేసి ఆదివారం స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతుమేడిగడ్డ బరాజ్‌తో సంబంధం లేకుండా కన్నెపల్లి పంప్ హౌస్‌లో మోటార్లు ఆన్ చేస్తే తెలంగాణను సస్యశ్యామలం చేయొచ్చు అని అన్నారు. అయినా మోటార్లు ఆన్ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. వారి చేతగాని తనం బయటపడుతుందనే భయంతోనే కన్నెపల్లికి వెళ్తున్న తమను అడ్డుకుంటోందని అన్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు పడాల రవీందర్,అంకూస్,ఎండి షకీల్,కరుణాకర్ లు ఉన్నారు.

## సిద్దిపేట కమిషనరేట్‌లో జూలై 7 నుంచి 22 వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలు

ధర్నాలు, ర్యాలీలు, డీజే సౌండ్‌కు అనుమతి తప్పనిసరి



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 5: సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా జూలై 7 ఉదయం 6 గంటల నుంచి జూలై 22 ఉదయం 6 గంటల వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్ తెలిపారు. ఈ కాలంలో ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించాలంటే సంబంధిత ఏసీపీ నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలని సూచించారు. బంద్‌ల పేరుతో ప్రజలను, సంస్థలను లేదా కార్యాలయాలను బలవంతంగా మూసివేయాలని ఒత్తిడి చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే శబ్ద కాలుష్య నియంత్రణలో భాగంగా కమిషనరేట్ పరిధిలో భారీ శబ్దంతో కూడిన డీజే సౌండ్ వినియోగంపై కూడా ఇదే కాలానికి నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. మైక్ సెట్ వినియోగం అవసరమైతే సంబంధిత డివిజన్ ఏసీపీ అనుమతి తీసుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

## సమన్వయం, బాధ్యత, సమర్థతతో ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించాలి

క్రమశిక్షణ, సమన్వయం, బాధ్యతాయుత సేవలతోనే ఉత్తమ ఫలితాలు

డీజీపీ దృశ్య సమీక్ష సమావేశంలో చర్చించిన అంశాలపై జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా ఎస్పీ

జూలై ఆదివారండీజీపీ ఆదేశాల సమర్థ అమలే ప్రతి పోలీసు అధికారి ప్రధాన లక్ష్యంగా ఉండాలి విధి నిర్వహణలో బాధ్యత, క్రమశిక్షణ, సమన్వయంతో ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించాలి" అని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి,అన్నారు .జిల్లా పోలీసు కార్యాలయం సమావేశ భవనంలో జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, జిల్లా పోలీసు కార్యాలయంలోని స్పెషల్ బ్రాంచ్, ఐటీ కోర్, డీసీఆర్బీ, కంట్రోల్ రూమ్, సైబర్ క్రైం, నార్కోటిక్, ఏఆర్, జిల్లా పోలీసు కార్యాలయం తదితర విభాగాల అధికారులు, సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు. శుక్రవారం రాష్ట్ర డీజీపీ గారి ఆధ్వర్యంలో జరిగిన దృశ్య సమీక్ష సమావేశంలో చర్చించిన అంశాలను జిల్లా స్థాయిలో వివరించి, ప్రతి విభాగం తన విధులు, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించేలా అవసరమైన మార్గదర్శకాలను అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..పోలీసుశాఖలో ప్రతి విభాగం ఒకదానికొకటి అనుసంధానంగా పనిచేసినప్పుడే ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, నాణ్యమైన సేవలు అందించగలుగుతాం. ప్రతి అధికారి, ప్రతి పోలీసు సిబ్బంది తమ బాధ్యతలను పూర్తిగా అవగాహన చేసుకొని, డీజీపీ ఆదేశాలు, రాష్ట్ర పోలీసు శాఖ లక్ష్యాలకు అనుగుణంగా క్రమశిక్షణ, నిజాయితీ, గల అంకితభావంతో విధులు నిర్వర్తించాలి. సమాచార సమన్వయం, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, సమయపాలన, బాధ్యతాయుత పనితీరే పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయి. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి పోలీసు అధికారికి అత్యున్నత బాధ్యత. ప్రతి విభాగం పరస్పర సహకారంతో పనిచేస్తూ సమర్థవంతమైన పోలీసింగ్‌కు ఆదర్శంగా నిలవాలని ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచ్, ఐటీ కోర్, డీసీఆర్బీ, కంట్రోల్ రూమ్, సైబర్ క్రైం, నార్కోటిక్, ఏఆర్ మరియు జిల్లా పోలీసు కార్యాలయంలోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సమావేశంలో విభాగాల వారీగా విధులు, బాధ్యతలు, సమన్వయం, సమాచార మార్పిడి, సాంకేతిక వ్యవస్థల వినియోగం, పెండింగ్ పనుల పురోగతి తదితర అంశాలపై ఎస్పీ సమగ్రంగా సమీక్షించి అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయం ఏ ఓ, సునంద, రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చాకివలస రహదారికి తక్షణమే కొత్త బీటీ రోడ్డు నిర్మించాలి -- వైఎస్సార్‌సీపీ నాయకులు నడుపూరు వెంకటేష్ డిమాండ్

ఏది గుంతో... ఏది రోడ్డో తెలియని దుస్థితి -- చాకివలసకు తక్షణమే కొత్త బీటీ రోడ్డు నిర్మించాలి!

)భోగాపురం నుంచి చాకివలస గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ ంటున్నారని వైఎస్సార్‌సీపీ నాయకుడు నడుపూరు వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. భోగాపురం నుంచి చాకివలస వరకు సుమారు 2.75 కిలోమీటర్ల రహదారి ఉండగా,అందులో కేవలం 750 మీటర్ల మేర మాత్రమే కొత్త రోడ్డు నిర్మించారని,మిగిలిన 2 కిలోమీటర్ల రహదారి పూర్తిగా గుంతలమయంగా మారిందన్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో గుంతల్లో నీరు నిలిచి,ఏది గుంతో,ఏది రోడ్డో గుర్తించలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. ఈ రహదారిపై ప్రతిరోజూ విద్యార్థులు, రైతులు, కార్మికులు, మహిళలు, వృద్ధులు, వాహనదారులు ప్రయాణిస్తున్నప్పటికీ ప్రమాదాలను ఎదుర్కొంటున్నారని అన్నారు. అత్యవసర సమయంలో అంబులెన్స్ వంటి సేవలు కూడా గ్రామానికి చేరుకోవడం కష్టంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని వెంటనే పరిశీలించి,కేవలం గుంతలు పూడ్చే మరమ్మతులతో సరిపెట్టకుండా,మిగిలిన 2 కిలోమీటర్ల రహదారికి పూర్తిస్థాయిలో నూతన బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులను,రాష్ట్ర ప్రభుత్వాన్ని నడుపూరు వెంకటేష్ డిమాండ్ చేశారు. గ్రామ ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించేలా తక్షణమే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కోరారు. చాకివలస గ్రామ ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ రహదారిపై అధికారులు,ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# భారత రాజకీయాల్లో చెరగని ముద్రవేసుకున్న రామ్ విలాస్ పాశ్వన్

సత్తెనపల్లి, జులై 5, పల్నాడు జిల్లా ప్రతినిధి జి ఎస్ రాజు పద్మభూషణ్ రామ్ విలాస్ పాశ్వన్‌అంటే కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పరిచయం అక్కరలేని వ్యక్తి భారత రాజకీయాల్లో ఐదు దశాబ్దాలు గా చెరగని ముద్ర వేసుకున్నారని లోక్ జనశక్తి పార్టీ(రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. పద్మభూషణ్ రామ్ విలాస్ పాశ్వన్ 80 వ జయంతి సందర్భంగా పల్నాడు జిల్లా సత్తెనపల్లి పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పేరుకు బీహార్ రాష్ట్రమైనా దేశమంతా నా వాళ్లు అనుకునేవాల్లో మొదటి వ్యక్తి పాశ్వన్ అని కొనియాడారు. న్యాయ శాస్త్రం చదివిన ఈయన విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో వచ్చి ఎనిమిది సార్లు లోక్ సభకు ఒకసారి రాజ్యసభ కు ఎంపికైయ్యారని తెలిపారు. అంతేకాకుండా వి.పి.సింగ్, దేవెగౌడ, ఐకె గుజ్రాల్, వాజ్ పాయ్, మన్మోహన్ సింగ్, మోదీ ఇలా ఆరుగురు ప్రధాన మంత్రుల వద్ద పలు శాఖల మంత్రిగా పనిచేసి ఆ శాఖలకే వన్నె తెచ్చారని కొనియాడారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలతో పాటు అగ్రవర్ణాల్లో పేదలు సామాజిక, రాజకీయ, ఆర్థికాభివృద్ధికి ఆయన ఎంతగానో పాటుపడ్డాడని తెలిపారు. పాశ్వన్ ఆశయాల సాధన కోసం ఆయన కుమారుడు ప్రస్తుత కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వన్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చందోలు సత్యనారాయణ లు పాటు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ పార్టీ మీది.. మనది.. మన అందరిదనీ రాష్ట్రం, దేశంలో పార్టీ ని ఆదరించి అండగా నిలవాలి అయన పిలుపునిచ్చారు. అనంతరం పరివర్తన మానసిక ఆశ్రమ పాఠశాల్లో అల్పాహారం, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు షేక్ కాసిం పీరా, మహంకాళి బ్రహ్మానంద చారి, వెంకట్రావ్, షేక్ ఖాదర్, కొరబండి రాబర్ట్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాడు )ఎస్సీ ఏకసభ్య కమిషన్ వేదిక పై రమ్మీ ఆడిన జిల్లా రెవెన్యూ అధికారి..!

( నేడు ) అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకల్లో వివాదం.

అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) ప్రవర్తనపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కార్యక్రమానికి హాజరైన పలువురు ఎస్టీ ప్రజా సంఘాల నాయకులు చేసిన ఆరోపణల ప్రకారం, ఎస్సీ ఏకసభ్య కమిషన్ సభ్యుడు ప్రసంగిస్తున్న సమయంలో జిల్లా రెవెన్యూ అధికారి తన మొబైల్ ఫోన్‌లో బిజీగా కనిపించడం అక్కడి కార్యక్రమాన్ని, ప్రజా సంఘాల నాయకులను అవమానపరచినట్లు వారు పేర్కొన్నారు. అదే సమయంలో జిల్లా కలెక్టర్ వేదిక పై గౌరవప్రదంగా కార్యక్రమాన్ని వీక్షిస్తుండగా, జిల్లా రెవెన్యూ అధికారి వ్యవహరించిన తీరు బాధ్యతాయుతమైన ప్రభుత్వ అధికారి హోదాకు తగిన విధంగా లేదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన కార్యక్రమంలో ఇటువంటి నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడం ఆయా వర్గాల పట్ల చిన్నచూపుగా భావించే పరిస్థితి ఏర్పడిందని ప్రజా సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. అంతేకాకుండా, జిల్లా స్థాయి ప్రభుత్వ అధికారి అయిన డీఆర్వో వ్యక్తిగతంగా యూట్యూబ్ ఛానల్ నిర్వహించడం, ప్రభుత్వ సేవలో ఉండి అధికారిక హోదాకు భంగం కలిగించే విధంగా వివిధ సందర్భాల్లో వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు పాటించాల్సిన సేవా నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారా అనే అంశం పై విచారణ జరపాలని పలువురు ప్రజా సంఘాల ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన పై జిల్లా పరిపాలన స్పందించి, వాస్తవాలను నిర్ధారించి అవసరమైతే తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# ఆహార భద్రతా శాఖలో ఫుడ్ సేఫ్టీ పేరుతో " షో " అధికారిని..!

ఉద్యోగ నిర్వహణ, ప్రచార ఆర్భాటం మూడు పూలు ఆరు కాయలు.

తస్లీం తీరంతా ఇస్తినమ్మ వాయనం పుచ్చుకుంటున్న వాయనం.

జిల్లా ఆహార భద్రత అధికారి తస్లీమ్ వ్యవహారశైలి పై పలువురు వ్యాపారులు, ప్రజలు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయంలో అందుబాటులో ఉండాల్సిన సమయంలో ఎక్కువగా క్షేత్రస్థాయిలోనే తిరుగుతూ, ముఖ్యంగా చిరు వ్యాపారుల పై వరుస తనిఖీలు నిర్వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. పాల విక్రేతలు, కోళ్ల వ్యాపారులు, మాంసం విక్రేతలు వంటి చిన్న వ్యాపారుల పై తరచూ తనిఖీలు నిర్వహిస్తూ, వాటికి సంబంధించిన వీడియోలు, ఫోటోలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసుకుంటున్నారని విమర్శిస్తున్నారు. అయితే పెద్ద హోటళ్లు, ప్రముఖ ఆహార సంస్థల పై కూడా ఇదే స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నారా అనే ప్రశ్నను కొందరు వ్యాపారులు లేవనెత్తుతున్నారు. అలాగే, శాఖ నిబంధనల అమలులో సమానత్వం పాటించాలని, చిన్నా-పెద్దా అనే తేడా లేకుండా అన్ని వ్యాపార సంస్థల పై ఒకే విధమైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ముఖ్యంగా శాఖను అడ్డం పెట్టుకుని అక్రమ వసూళ్లు జరుగుతున్నాయంటూ ఆరోపణలు చేస్తున్నప్పటికీ, ఈ ఆరోపణలకు ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ఆధారాలు బయటకు రాలేదు. కానీ పత్రిక కొన్ని ఆహార భద్రత శాఖకు సంబంధించిన వ్యాపార సంస్థల వద్ద స్వయంగా విచారించి వీరి అవినీతి వివరాలను వెల్లడించిన ఆధారాలను పత్రిక సేకరించింది. సంబంధిత ఉన్నతాధికారులు ఈ ఆరోపణల పై విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని వారు కోరుతున్నారు. కొన్ని నేపథ్యాలలో తాజాగా కొంతమంది అనామత్ వ్యక్తులు ఆహార భద్రత శాఖ అధికారులు అని నకిలీ అవతారం ఎత్తి దందాకు పాల్పడిన ఘటనలు నెలకొన్నాయి. నకిలీలే ఇంత విశ్వరూపం దాల్చితే. ఇక తస్లీమ్ లాంటి అధికారులకు ఎంత అవినీతి అర్జున ఉందో విజిలెన్స్ లాంటి

# గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న జడల సురేందర్

ముత్తారం మండలం రామకృష్ణాపూర్ గ్రామంలో సూరం శైలజ--రమేష్ దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పెద్దపల్లి 23వ వార్డు కౌన్సిలర్, మున్నూరు కాపు జిల్లా అధ్యక్షుడు జడల సురేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహ యజమానులను కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, కొత్త ఇంట్లో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి కొంతసేపు ఆత్మీయంగా ముచ్చటించి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ గృహప్రవేశ వేడుకలో ఇసంపల్లి శ్రీనివాస్, చొప్పరి నరసయ్య, ఉప్పు రమేష్‌తో పాటు గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు, బంధువులు, స్నేహితులు పాల్గొని నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

# జిల్లాలోని తెలంగాణ సాంఘిక సం క్షేమ గురుకుల విద్యా సంస్థల్లో ఇం టర్ ప్రథమ సంవత్సరం స్పాట్ అ డ్మిషన్లు:

మరికల్: తెలంగాణ సాంఘిక సం క్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలికలు) మరికల్ ఆధ్వర్యంలో 2026--27 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ మొదటి సంవత్సరం లో ప్రవేశాల కు స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా సమన్వయ అధికారిణి బి. నాగమణి మాల తె లిపారు. మిగిలి ఉన్న ఖాళీలను భ ర్తీ చేయడానికి జిల్లా స్థాయిలో జూ లై 6, 2026 తేదీన ఈ స్పాట్ అడ్మి షన్స్ నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా, నారాయణపేట జిల్లాలో ని తెలంగాణ సాంఘిక సంక్షేమ గు రుకుల పాఠశాల / కళాశాల లో 5 బాలికల దామరగిద్ద (బాలురు) క ళాశాలల్లో ఎంపీసీ, బైపిసి,గ్రూపుల లో ఉన్న ఖాళీల భర్తీ కోసం ప్రవేశా లు జరగనున్నాయి. ఆసక్తి అర్హత గల విద్యార్థులు జూలై 6వ తేదీన ఉదయం10:00నుండిమధ్యాహ్నం 1 గంటల వరకు దరఖాస్తుల స్వీక రణ, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ధృవ పత్రాల పరిశీలన అనంతరం ఫలి తాలను వెల్లడించగలం. మరికల్ గురుకుల క్యాంపస్ లో జరిగే ఈ స్పాట్ కౌన్సెలింగ్ కు నేరుగా హాజ రుకావాలని కోరడమైనది.

**విద్యా ర్థులు తమ వెంట తీసుకు రావల సిన పత్రాలు: ఒరిజినల్ సర్టిఫికెట్లు మరియు అన్ని ధృవపత్రాల రెండు సెట్ల జిరాక్స్ కాపీలు.**

1)10 వ, తరగతి షార్ట్ మెమో (ప దోతర గతి షార్ట్ మెమో). 2.)(బోనఫైడ్ సర్టిఫికె ట్ / స్టడీ సర్టి ఫికెట్). 3) కులము సర్టిఫికెట్ (కుల ధృవీక రణ పత్రం). 4). (ఆదాయ ధృవీకరణ పత్రం)5)(నివాస ధృవీకరణ పత్రం / నేటి విటీ సర్టిఫికెట్). 6) (టి.సి / బదిలీ పత్రం)7) (తల్లిదండ్రుల ఆధార్ కార్డ్ జి రాక్స్). 8) 4 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని సూచిం చారు.

## సత్తుపల్లి ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం.

## ఏరియా ఉద్యోగుల సమస్యలపై చర్చించిన ఐఎన్టీయూసీ

:సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం స్ట్రక్చర్ సమావేశం జి.ఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించారు. సత్తుపల్లి ఏరియా పరిధిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏరియా అధికారులతో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో ఐ.ఎన్.టి.యూ.సీ నాయకులు కోరారు. స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో పలు అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా సత్తుపల్లి జి.ఎం కార్యాలయంలో పర్సనల్ డిపార్ట్మెంట్ , ఫైనాన్స్ డిపార్ట్మెంట్ కి ఏర్పాటు , ఉద్యోగుల నివసించే కాలనీలో కమ్యూనిటీ హాల్ ఏసి లు ఏర్పాటు , ఇండోర్ స్టేడియం ప్రారంభించాలని , చిల్డ్రన్ పార్క్ , కాంపౌండ్ వాల్ ఎత్తు పెంపు మరియు చుట్టు లైటింగ్ ఏర్పాటు చేయాలని , డిస్పెన్సరీలో మౌలిక వత్తులు మెరుగుపరుస్తూ ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలని , ఐ.ఈ.డి స్టడీ ప్రకారం సత్తుపల్లి ఏరియా లో మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్లు సర్దుబాటు చేయాలని కోరారు. అదేవిధంగా గతంలో జరిగే స్ట్రక్చర్ మీటింగ్ అంశాలపై చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ప్రాతినిధ్య సంఘం నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కృషి చేస్తుందని , ఇప్పటివరకు ఏ విధంగా ఉత్పత్తి లక్ష్యసాధనలో సహకరించారో ఇకముందు కూడా సహకరించి సంస్థ పురోభివృద్ధిలో తోడ్పడాలని జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు బొల్లం శ్రీనివాస్ ( ఎస్ ఓ టు జి.ఎం ), ప్రహ్లాద్ ( ప్రాజెక్ట్ ఆఫీసర్ , జే.వి.ఆర్ ఓసి ) , సునీల్ వర్మ ( ప్రాజెక్ట్ ఆఫీసర్ , కిష్టారం ఓసి ) , శ్రీనివాస్ రావు ( ప్రాజెక్ట్ ఇంజినీర్ ) , సోమశేఖర్ ( ఏరియా ఇంజనీర్ ) , తిరుపతి ( పర్సనల్ ఆఫీసర్ ) , సురేష్ ( డీజీఎం , జే.వి.ఆర్ సి.హెచ్.పి ) , ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు , సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు , సంక్షేమ అధికారులు కావ్య , శ్రీనివాస్ ఇతర డిపార్ట్మెంట్ల అధికారులు , ఐఎన్టీయూసీ ప్రాతినిధ్య సంఘం నాయకులు క్రాంతి కుమార్ , కోటేశ్వరరావు , నాగ ప్రకాష్ పాల్గొన్నారు.

# బేతుపల్లి రెవిన్యూ పరిధిలో భూ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి....

శ్రీనివాస్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు....

సత్తుపల్లి మండలం బేతుపల్లి రెవెన్యూ పరిధిలో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న ఎంజాయ్ మెంట్ సర్వేను పూర్తి చేసి రైతులకు న్యాయం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బేతపల్లి రెవిన్యూ పరిధిలోని 133, 878 /938,148 సర్వే నెంబర్లలో రైతుల పరిస్థితి ఇబ్బందికరంగా ఉందన్నారు. భూములు లేని వారికి రికార్డుల్లో పట్టాదారులుగా ఉండటం, భూములు సాగు చేసుకుంటున్న వారికి హక్కులు లేకపోవడంతో రైతులకు ప్రభుత్వ పథకాలు అందక ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా రైతుల సమస్యలు పరిష్కరించడంలో పాలకులు విఫలమవుతున్నారన్నారుప్రభుత్వాలు మారినప్పుడల్లా సర్వేల పేరుతో కొన్ని రోజులు వేగవంతం చేసి రాజకీయ నాయకుల జోక్యంతో కాలయాపన చేసి చేతులు దులుపుకోవడం జరుగుతుందన్నారు. రైతుల భూములకు సంబంధించి హక్కులు శాశ్వతంగా లభించడం లేదని, ఏళ్ల తరబడి తమ భూముల విషయంలో రైతులు అభద్రత భావంతో కాలం వెళ్ళ దీస్తున్నారన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించే దిశగా రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. రెవెన్యూ పరిధిలోని మొత్తం భూములను సర్వే చేయించాలని డిమాండ్ చేశారు. గ్రామసభలు నిర్వహించి రైతుల అభిప్రాయాలు తెలుసుకొని సమస్యను త్వరగా పరిష్కరించే విధంగా చూడాలన్నారు. లేనియెడల రైతులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు.

## నూతన వాసవి మాత ఆలయాని నిర్మాణానికి భూమి పూజ

మక్తల్ మండలం జక్లేర్ స్టేజి వద్ద ఆదివారం వాసవి మాత ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు శ్రీనివాస చారి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జక్లేర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు చంద్రశేఖర్, కృష్ణమూర్తి, వెంకటయ్య, పాండురంగయ్య, శ్రీనివాసులు శెట్టి, సుదర్శన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బేగంపేట అభివృద్ధి పనులకు నిధులు.. మంత్రి శ్రీధర్ బాబుకు దాసరి శివ కృతజ్ఞతలు

రామగిరి మండలం బేగంపేట గ్రామ అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాసరి శివ కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల మంత్రి శ్రీధర్ బాబును కలిసి బేగంపేట గ్రామంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి సంబంధించిన సమగ్ర నివేదికను దాసరి శివ అందజేశారు. దీనిపై స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు గ్రామ అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా బేగంపేట గ్రామ అభివృద్ధికి సహకరించిన మంత్రి శ్రీధర్ బాబుకు దాసరి శివ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఈ నిధులు ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ తోటి మిత్రునికి 40 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన 2000-2001 జడ్.పి.హెచ్.ఎస్ కేతేపల్లి పదవ తరగతి బ్యాచ్ మిత్రులు.

వల్లభాపూర్ గ్రామానికి చెందిన రాజ వర్ధన్ చారి అనే వ్యక్తి ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగి ,కాలు రెండు చోట్ల విరిగి ఆసుపత్రిలో చికిత్స పొంది ,ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న అతనికి, అతని ఆర్థిక పరిస్థితిని గమనించిన తోటి స్నేహితులు పదవ తరగతి 2000-2001 జెడ్ పి హెచ్ ఎస్ కేతపల్లి బ్యాచ్ కి చెందిన రంగస్వామి ,నవీన్, ఆంజనేయులు , మరి కొంతమంది మిత్రులు కలిసి అతనికి రూ 40,000 రూపాయలు ఆర్థిక సాయం చేసి, అతనికి మనోధైర్యం కోల్పోవద్దని మీకు మీ కుటుంబానికి మేము అండగా ఉంటామని ధైర్యాన్ని ఇచ్చారు.

# సత్తుపల్లి నియోజకవర్గం లో రెవెన్యూ మంత్రి పొంగులేటి పర్యటన

ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజక వర్గంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కల్లూరు, సత్తుపల్లి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపనలు చేశారు. ఈ పర్యటనలో బాగంగా సత్తుపల్లి లోని జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (జెవిఆర్ డిగ్రీ కళాశాల)

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

సోమవారం - 06 - జూలై - 2026

# ప్రేమికుల దినోత్సవం స్పెషల్.. ప్రేమ యాత్రలకు ఇవే బెస్ట్ డెస్టినేషన్స్..!

ప్రేమికుల దినోత్సవం అంటేనే ఇద్దరు వ్యక్తుల మధ్య ఉండే ఆత్మీయ అనుబంధాన్ని వేడుక చేసుకోవడం. ఈ ఏడాది వాలెంటైన్స్ డే శనివారం రావడంతో.. సెలవుల గురించి ఆలోచించకుండా ఒక చిన్నపాటి విహారయాత్రను ప్లాన్ చేసుకోవచ్చు. కొందరు ముందే రిజర్వేషన్లు చేసుకుని సిద్ధంగా ఉంటే.. మరికొందరు ఆఫీసు పనుల ఒత్తిడిలోపడి ప్లానింగ్ను ఆఖరి నిమిషం వరకూ వాయిదా వేస్తుంటారు. మీరుకూడా ఆ లాస్ట్ మినిట్ లిస్ట్లో ఉన్నారా? అయినా కంగారేం లేదు! సాధారణంగా వాలెంటైన్స్ డే సందర్భంగా పాపులర్ టూరిస్ట్ ప్రాంతాలన్నీ రట్టిగా ఉంటాయి. కాబట్టి తర్వాతి వీకెండ్ వరకైనా ప్లాన్ చేయండి. రొటీను భిన్నంగా కాస్త ప్రశాంత తను, కొత్తదనాన్ని ఇచ్చే ఈ ప్రదేశాల్లో బిలేటెడ్ ప్రేమికుల దినోత్సవం జరుపుకోండి.





### కలర్‌ఫుల్ కేరళ :

ప్రకృతి ఒడిలో సేదతీరాలని అను కునే జంటలకు వాయనాడ్ ఒక స్వర్గధామం. దట్ట మైన అడవులు, ఎత్తయిన కొండలు, రకరకాల వన్య ప్రాణులతో ఈ ప్రాంతం పర్యాటకులను మంత్రము గ్ధులను చేస్తుంది. ముఖ్యంగా ఇక్కడి నియోలిథిక్ కాలం నాటి పురాతన గుహలు, అందమైన రిసార్టులు మీ వీకెండ్ను మరింత కలర్ ఫుల్గా మారుస్తాయి. ప్రకృతి ప్రేమికులకు వాయనాడ్ ఫస్ట్ ఛాయిస్ అవుతుంది.

### సుగంధాల గుబాలింపు:

మీకు కొండలు, పచ్చని ప్రకృతి అంటే ఇష్టమా? అయితే కూర్గ్ ను మించిన మరో ఆప్షన్ లేదు. పశ్చిమ కనుమల్లోని ఈ అందం మైన ప్రాంతంలో ఎటుచూసినా కాఫీ తోటలు, సుగంధ ద్రవ్యాల గుబాళింపులు మీకు స్వాగతం పలుకుతాయి. ఇక్కడి హోమ్ స్టేలు, లగ్జరీ రిసార్టులు మీ ట్రిప్పు మరింత రొమాంటిక్‌గా మారుస్తాయి. స్థానిక వంటకాలను రుచి చూస్తూ జలపాతాలు హోరులో మీ భాగస్వామితో గడిపే సమయం మర్చిపోలేని జ్ఞాపకంగా మిగిలిపోతుంది.



### కొత్త లోకం:



మీకు వైట్ వాలెంటైన్స్ డే జరుపుకోవా లని ఉందా? చుట్టూ మంచు కురుస్తుంటే, ఆ మంచులో మీ ప్రియమైన వారితో గడపాలని అను కుంటున్నారా? అయితే వెంటనే అరుణాచల్ ప్రదేశ్ లోని తవాంగ్కు టికెట్స్ బుక్ చేసుకోండి. మంచుతో కూడిన పర్వత శిఖరాలు, నిశ్శబ్దంగా ఉండే లోయలు ప్రేమికులకు ఒక అద్భుతమైన అనుభూ తిని ఇస్తాయి. ఇక్కడి పురాతన బౌద్ధ మఠాలు చూస్తుంటే వేరే ప్రపంచంలో ఉన్నామనే భావన కలుగుతుంది.

# పర్యావరణానికి ఎంతో మేలు చేసే ప్లానెటరీ హెల్త్ డైట్.. అసలేంటిది.. దీన్ని ఎలా పాటించాలి..?



ఈట్-లాన్సెట్ డైట్ లేదా ప్లానెటరీ హెల్త్ డైట్ అనేది ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా భూమి సహజ వనరులను రక్షించేందుకు రూపొందించిన శాస్త్రీయ ఆహార విధానం. 2019లో 16 దేశాలకు చెందిన 37 మంది నిపుణులు కలిసి ఈ డైట్‌ను రూపొందించారు. 2050 నాటికి 10 బిలియన్ జనాభాకు ఆహారం అందించడంలో పర్యావరణానికి నష్టం కలగకుండా ఉండటం దీని ప్రధాన లక్ష్యం. ఈ డైట్ కఠినమైన నియమాలపై ఆధారపడినది కాదు. వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా మార్చుకునే విధంగా ఉంటుంది. ఇందులో కూరగాయలు, పండ్లు, సంపూర్ణ ధాన్యాలు, పప్పులు, గింజలు ప్రధాన భాగంగా ఉంటాయి. అలాగే పాలు, గుడ్లు, మాంసం వంటి వాటిని చాలా పరిమితంగా మాత్రమే తీసుకోవాలని ఈ డైట్ సూచిస్తుంది. సాధారణంగా పురుషులకు రోజుకు సుమారు 2,500 కేలరీలు, మహిళలకు 2,000 కేలరీలు సూచిస్తారు. ప్లానెటరీ హెల్త్ డైట్ అనేది ప్రపంచవ్యాప్తంగా అనుసరించదగిన రిఫరెన్స్ డైట్‌గా పరిగణించబడుతుంది. ఇది భిన్న ప్రాంతాలు, సంస్కృతులకు అనుగుణంగా మార్పులు చేసుకునే అవకాశం ఇస్తుంది. ముఖ్యంగా మొక్కల ఆధారిత ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలని, జంతు ఆధారిత ఆహారాన్ని తగ్గించాలని సూచిస్తుంది.డైట్ ప్లాన్

### ఏయే ఆహారం ఎంత తీసుకోవాలి..

ఈ డైట్‌లో ఆహారం ఎంత మోతాదులో తీసుకోవాలో కూడా సూచించబడుతుంది. రోజుకు కనీసం 300 గ్రాముల కూరగాయలు, 200 గ్రాముల పండ్లు తీసుకోవాలి. సంపూర్ణ ధాన్యాలు సుమారు 232 గ్రాములు తీసుకోవడం ద్వారా శరీరానికి స్థిరమైన శక్తి లభిస్తుంది. అలాగే పప్పులు 75 గ్రాములు, గింజలు 50 గ్రాములు, ఆరోగ్యకరమైన నూనెలు 40 గ్రాములు తీసుకోవాలి. పాలు, గుడ్లు, చేపలు, చికెన్ వంటి ప్రోటీన్ ఆహారాలను మాత్రం పరిమితంగా తీసుకోవాలి. రోజుకు 250 గ్రాముల పాలు, గుడ్లు ఒకరోజు విడిచి ఒకటి, చేపలు లేదా చికెన్ 29 గ్రాములు మాత్రమే తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎర్ర మాంసం (రెడ్ మీట్) కేవలం 14 గ్రాములకే పరిమితం చేయాలి. అదనపు చక్కెర 31 గ్రాములకు మించకూడదు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ భూమి, నీటి వనరులను భారీగా వినియోగిస్తూ, గ్రీన్ హౌస్ వాయువులను అధికంగా విడుదల చేస్తున్నారు. ఈ డైట్‌ను అనుసరించడం ద్వారా పర్యావరణంపై పడే ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో ఎర్ర మాంసం వినియోగం 80-90% వరకు తగ్గించాల్సిన అవసరం ఉంది.

### అనేక లాభాలు..

ప్లానెటరీ హెల్త్ డైట్ అనుసరించడం వల్ల ఆరోగ్యపరమైన అనేక లాభాలు ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులను తగ్గించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు అధికంగా ఉండటం వల్ల శరీరంలో వాపు, ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. వ్యాధుల బారిన పడే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. హార్వర్డ్ పరిశోధన ప్రకారం, ఈ డైట్‌ను క్రమంగా పాటించడం వల్ల ముందస్తు మరణ ప్రమాదం సుమారు 30% వరకు తగ్గుతుంది. గుండె వ్యాధులు, క్యాన్సర్, స్ట్రోక్, డయాబెటిస్ వంటి వ్యాధుల ప్రమాదం కూడా తగ్గుతుంది. ప్రపంచవ్యాప్తంగా సంవత్సరానికి 11 మిలియన్ మరణాలను నివారించవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు. ఈ డైట్ గుండె, మెదడు ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలోనూ సహాయపడుతుంది. మొక్కల ఆధారిత ఆహారాలు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, రక్తప్రసరణను మెరుగుపరుస్తాయి. అలాగే మెదడు పనితీరును కాపాడి మతిమరుపు సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా ఈ డైట్ ఉపయోగకరంగా ఉంటుంది. ఫైటోకెమికల్స్, విటమిన్లు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల శరీరానికి రక్షణ లభిస్తుంది. ప్రాసెస్డ్ ఫుడ్స్, రెడ్ మీట్ తగ్గించడం ద్వారా క్యాన్సర్ ప్రమాదం తగ్గుతుంది.రెస్టారెంట్ సమీక్షలు

### పర్యావరణ పరిరక్షణ కూడా..

పర్యావరణ పరిరక్షణలో కూడా ఈ డైట్ కీలక పాత్ర పోషిస్తుంది. గ్రీన్ హౌస్ వాయువుల ఉద్గారాలను 29% వరకు తగ్గించడమే కాకుండా, ఎరువుల వినియోగాన్ని 21% వరకు తగ్గిస్తుంది. వ్యవసాయ భూమి అవసరాన్ని కూడా 51% వరకు తగ్గించే సామర్థ్యం ఉంది. ప్లానెటరీ హెల్త్ డైట్ అనేది ఆరోగ్యానికి, పర్యావరణానికి సమతుల్యమైన పరిష్కారం. సరైన ఆహార ఎంపికల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా భూమిని కూడా రక్షించవచ్చు. అయితే ఈ డైట్‌ను అనుసరించే ముందు వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా వైద్యుల సలహా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# వేసవిలో శరీరానికి ఐరన్ లభించాలంటే.. ఈ ఆహారాలను తీసుకోవాలి..

ఇనుము మనిషి శరీరానికి అత్యంత అవసరమైన ఖనిజం. ఇది హిమోగ్లోబిన్ తయారీలో కీలక పాత్ర పోషిస్తుంది. హిమోగ్లోబిన్ రక్తం ద్వారా ఆక్సిజన్‌ను శరీరమంతా చేరవేయడానికి సహాయపడుతుంది. శరీరంలో ఇనుము సరిపడినంత ఉండటం వల్ల శక్తి స్థాయిలు, మెదడు పనితీరు మెరుగ్గా ఉంటాయి. ఇనుము లోపం వల్ల అనీమియా అనే సమస్య ఏర్పడుతుంది. ఈ సమస్య భారతీయ మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. దీని వల్ల అలసట, బలహీనత, రోగనిరోధక శక్తి తగ్గడం వంటి సమస్యలు వస్తాయి. అలాగే శరీరంలోని పలు ముఖ్యమైన ప్రక్రియలకు కూడా ఇనుము అవసరం. ఇనుము స్థాయిని పెంచుకోవడానికి సరైన ఆహారం తీసుకోవడం అత్యంత ప్రభావవంతమైన మార్గం. ఆహారాల్లో హీమ్ ఐరన్ (జంతు ఆహారాల్లో), నాన్-హీమ్ ఐరన్ (మొక్కల ఆహారాల్లో) అనే రెండు రకాల ఐరన్ లభిస్తాయి. ఈ రెండింటినీ సమతుల్యంగా తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన ఇనుము అందుతుంది. వేసవిలో ఐరన్ ను అందించే అనేక భారతీయ ఆహారాలు మనకు అందుబాటులో ఉన్నాయి.



### దానిమ్మ పండ్లు, బీట్ రూట్..

వేసవిలో ఐరన్ ను పెంచుకోడానికి దానిమ్మ పండు మంచి ఎంపిక. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, ఇనుము, ఫైబర్, పొటాషియం వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, జీర్ణక్రియను సులభతరం చేయడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. పాలకూర కూడా ఇనుముకు మంచి వనరు. ఇది నాన్-హీమ్ ఐరన్ కలిగి ఉండటంతో శరీరానికి ఉపయోగపడుతుంది. దీనిని సలాడ్లు, పప్పు లేదా స్మూతీల రూపంలో తీసుకోవచ్చు. బీట్‌రూట్ రక్త ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది రెడ్ బ్లడ్ సెల్స్ ఉత్పత్తిని పెంచడంలో సహాయపడుతుంది. వేసవిలో దీన్ని సలాడ్ లేదా రైతా రూపంలో తీసుకోవచ్చు. పప్పులు, శనగలు వంటి ఆహారాలు కూడా మంచి ఐరన్ వనరులు. ఇవి శాకాహారులకు ఉత్తమమైన ఎంపికగా నిలుస్తాయి, రోజువారీ ఆహారంలో సులభంగా చేర్చుకోవచ్చు. పుచ్చకాయలో ఇనుము తక్కువగా ఉన్నప్పటికీ, వేసవిలో శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో ఇది ఎంతో ఉపయోగపడుతుంది. ఇది దాహాన్ని తీర్చడంలో కూడా సహాయపడుతుంది. బెల్లం సహజంగా ఇనుము అందించే ఆహారం. చక్కెరకు బదులుగా కొద్దిగా బెల్లం తీసుకోవడం వల్ల శరీరానికి కొంత ఇనుము లభిస్తుంది. అయితే దీనిని మితంగా మాత్రమే తీసుకోవాలి.

### మునగ ఆకులు, విటమిన్ సి..

మునగలో ప్లాంట్-బేస్డ్ ఐరన్ అధికంగా ఉంటుంది. ఇందులో విటమిన్ సి కూడా ఉండటంతో ఐరన్ శోషణను మెరుగుపరుస్తుంది. అందువల్ల ఇది ప్రత్యేకంగా ఉపయోగకరమైన ఆహారమని చెప్పవచ్చు. ఇవే కాకుండా గింజలు, విత్తనాలు, పూర్తి ధాన్యాలు, చేపలు, డ్రై ఫ్రూట్స్ కూడా ఐరన్ మంచి వనరులుగా పరిగణించబడతాయి. ఈ ఆహారాలను తీసుకోవడంతోపాటు ఐరన్ శోషణను మెరుగుపరచడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. హీమ్, నాన్-హీమ్ ఐరన్ రెండింటినీ కలిపి తీసుకోవడం మంచిది. అలాగే విటమిన్ సి ఉన్న ఆహారాలను ఐరన్ ఉన్న భోజనంతో తీసుకుంటే శరీరం ఐరన్‌ను సులభంగా గ్రహిస్తుంది. అదేవిధంగా టీ, కాఫీ, కాల్షియం వంటి పదార్థాలను ఐరన్ ఉన్న భోజనంతో కలిసి తీసుకోవడం నివారించాలి, ఎందుకంటే ఇవి ఐరన్ శోషణను తగ్గిస్తాయి. వేసవిలో ఈవిధంగా సరైన ఆహారం, మంచి అలవాట్ల ద్వారా శరీరంలో ఇనుము స్థాయిని సులభంగా పెంచుకోవచ్చు. ఇది ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని వైద్యులు తెలియజేస్తున్నారు.

# పేరెంటింగ్

# ఏఐతో... ఆటలొద్దు!

పిల్లలు ఏడుస్తారు, నవ్వుతారు, బుంగమూతి పెట్టి అలుగుతారు... వారికంటూ స్నేహితులు ఉంటారు. వారితో తమదైన భాషలో మాట్లాడుతుంటారు. ఇప్పుడు ఆ పిల్లల ప్రపంచంలోకి ఏఐ టాయ్స్ వచ్చాయి. ఫ్రెండ్‌తో మాట్లాడినట్లే పిల్లలు వాటితో మాట్లాడుతున్నారు. నవ్వుతున్నారు. తమకు ఏమనిపిస్తుందో చెబుతున్నారు...

వినడానికి ఇది బాగానే ఉంది కానీ... ఏ.ఐ. బొమ్మల ప్రభావం పిల్లలపై మంచిది కాదని చెబుతున్నారు పరిశోధకులు. సహజమైన బాల్యాన్ని, భావోద్వేగాలను 'ఏఐ బొమ్మలు' హరించకుండా జాగ్రత్త పడాలని సూచిస్తున్నారు... ఫ్రెండ్‌లాగా సంభాషించడం నుంచి భావోద్వేగాలు గ్రహించడం వరకు ఏఐ బొమ్మలు పిల్లలకు చేరువ అవుతున్నాయి. ఏఐ--ఆధారిత బొమ్మలు వినగలవు. అర్థం చేసుకోగలవు. ఏదైనా అడిగితే సమాధానాలు ఇవ్వగలవు. దీంతో అవి అపురూపంగా అనిపిస్తాయి. అయితే పిల్లలపై ఏఐ బొమ్మల ప్రభావం ఏ రకంగా ఉంటుంది అనే దానిపై జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ప్రతికూలతల గురించి చెప్పుకోవాలంటే.... పిల్లల భావోద్వేగాలకు సంబంధించి ఏఐ బొమ్మలు అతిగా స్పందిస్తుంటాయి. మితిమీరిన సానుభూతి చూపుతుంటాయి. ఒక నిమిషం విచారంగా, మరు నిమిషం సంతోషంగా ఉండగలిగే పిల్లలకు ఇది అవసరం లేదు అంటున్నారు నిపుణులు.

### సహజత్వం లేకుండా....

'పిల్లలకు ఏఐ బొమ్మలు తోడుగా ఉండే మాట వాస్తవమే అయినా, వివిధ సందర్భాలలో స్పందించడానికి సంబంధించి వాటి ఉద్దేశాలను అర్థం చేసుకోవడం కష్టం' అంటున్నారు నిపుణులు. 'ఏఐ ఆధారిత బొమ్మల కొత్త ట్రెండ్ ఆందోళన కలిగిస్తోంది' అంటుంది లండన్‌లోని డిజైన్ కంపెనీ 'మోరమా' వ్యవస్థాపకురాలు, యూకే డిజైన్ కౌన్సిల్ సభ్యురాలు జో బర్నార్డ్. మానవ సంబంధాలకు భిన్నంగా ఏఐ బొమ్మ ఫ్రెండ్స్ ఎప్పుడూ సహనంగా, స్నేహంగా ఉండేలా డిజైన్ చేశారు. 'ఏఐ బొమ్మలలో సహజ స్పందన లేక?ోవడం వల్ల, వాస్తవ ప్రపంచాన్ని పిల్లలు అర్థం చేసుకోలేరు. మీరు ఒక చాట్‌బాట్‌తో ఎంత దారుణంగా ప్రవర్తించినా, అది మిమ్మల్ని అభిమానిస్తుంది. కాని వాస్తవ ప్రపంచంలో అలా ఉండదు కదా!' అంటుంది జో బర్నార్డ్.

### ఇలా అయితే... చాలా కష్టం

సహజత్వం లోపించిన సంభాషణల వల్ల పిల్లలకు భావోద్వేగపరమైన నష్టాలతో?ౖటు, మేధోవికాసం (కాగ్నిటివ్ ఎఫర్ట్)పై కూడా ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. నిరంతరం పిల్లలతో సంభాషించేలా ఏఐ టాయ్స్‌ను రూ?ందించారు. దీనివల్ల పిల్లలలో ఆధారపడే తత్త్వం పెరిగే ప్రమాదం ఉంది. దాని బారి నుండి వారిని బయటికి తీసుకురావడం చాలా కష్టం అవుతుంది.

### వికటిస్తుందా?

ఒక వస్తువును ఎలా డిజైన్ చేస్తారనే దానిపైనే మనం దానితో ఎలా వ్యవహరిస్తామనేది ఆధారపడి ఉంటుంది. ఈ తరానికి సంబంధించి ఏఐ బొమ్మల కంపెనీలు 'ఆకర్షణీయత'కే పెద్ద పీట వేశాయి. అయితే ఆ ఆకర్షణీయ విధానం పిల్లల అవసరాలకు విరుద్ధంగా ఉంటుంది. ఏఐ బొమ్మల మార్కెట్ వేగంగా విస్తరిస్తున్నప్పటికీ, కంపెనీలు మరిన్ని ఫీచర్‌లు, సామర్థ్యాలను జోడించడానికి ?ోటీ పడుతున్నప్పటికీ, అది వికటించే ప్రమాదం ఉందని చెబుతున్నారు నిపుణులు.




### గాబో గందరగోళం!

మూడేళ్ల పిల్లల కోసం ఎన్నో ఏఐ బొమ్మలు మార్కెట్‌లో ఉన్నాయి. అయితే ప్రీ--స్కూల్ పిల్లలపై ఏఐ సాంకేతిక ప్రభావం గురించి చాలా తక్కువ పరిశోధన జరిగింది. తాజా విషయానికి వస్తే...అయిదేళ్ల లోపు పిల్లలపై ఏఐ బొమ్మల ప్రభావం ఎంత ఉంటుంది అనే దానిపై తొలిసారిగా ఒక అధ్యయనం నిర్వహించింది కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయ బృందం. ఈ నేపథ్యంలో పిల్లల కోసం రూ?ందించిన ఏఐ--ఆధారిత బొమ్మలకు సంబంధించి కఠినమైన నియంత్రణ అవసరం అని చెబుతున్నారు పరిశోధకులు. తమ అధ్యయనంలో భాగంగా మూడు నుండి అయిదు సంవత్సరాల వయస్సు గల కొద్దిమంది పిల్లలు 'గాబో' అనే ఏఐ బొమ్మతో ఎలా వ్యవహరిస్తారో పరిశీలించారు. 'గాబో' అనేది వాయిస్--యాక్టివేటెడ్ ఏఐ చాట్‌బాట్. ప్రీ--స్కూలు పిల్లలు దానితో మాట్లాడేలా, ఆటలు ఆడే విధంగా రూ?ందించారు. తమ అధ్యయనంలో భాగంగా 'గాబో' భాష, సంభాషణలకు సంబంధించిన నైపుణ్యాలను పరీక్షించారు. పిల్లలు 'గాబో'తో మాట్లాడడానికి తరచుగా ఇబ్బందిపడడాన్ని గమనించారు. పిల్లలు, పెద్దవారి గొంతుల మధ్య తేడాని 'గాబో' గుర్తించలేక?ోయింది. ఒక పిల్లవాడు బొమ్మతో 'నువ్వంటే నాకు ఇష్టం' అని చెప్పినప్పుడు అది అర్థం లేని సమాధానం ఇచ్చింది. పిల్లవాడి మాటకు 'థ్యాంక్యూ' లేదా 'నాకు కూడా నువ్వంటే ఇష్టం'లాంటి మాటలేవో వాడాలి. అలా కాకుండా...'మీరు ఎలా ముందుకు వెళ్లాలనుకుంటున్నారో నాకు తెలియజేయండి' అని స్పందించింది ఆ ఏఐ బొమ్మ. మూడేళ్ల చిన్నారి 'నాకు బాధగా ఉంది' అనే భావం వ్యక్తీకరించే మాట మాట్లాడినప్పుడు... 'నేను సంతోషంగా ఉండే చిన్న రోబోట్‌ని. ఈ సరదాను కొనసాగిద్దాం. మనం తర్వాత దేని గురించి మాట్లాడుకుందాం?' అని ఆ చిన్నారిని అడిగింది బొమ్మ.


### ఈ సమయంలో కరెక్ట్ కాదు

'పిల్లలు సామాజిక విషయాలను తెలుసుకునే అభివృద్ధి దశలో జనరేటివ్ ఏఐ అవుట్‌పుట్ గందరగోళంగా ఉంటోంది' అంటున్నారు పరిశోధకులు. 'గాబో వంటి బొమ్మలు పిల్లల మాటలు, భావాలను తప్పుగా అర్థం చేసుకోవచ్చు' అంటున్నారు అధ్యయన సహ రచయిత డాక్టర్ ఎమిలీ. సంవత్సర కాలం ?ౖటు ఏఐ బొమ్మల పనితీరును, పిల్లలపై వాటి ప్రభావాన్ని అధ్యయనం చేసిన తరువాత...'అయిదేళ్ల లోపు పిల్లల కోసం విక్రయించే ఏఐ బొమ్మలు సైకలాజికల్ సేఫ్టీని అందిస్తున్నాయని నిర్ధారించడానికి నియంత్రణ సంస్థలు వెంటనే చర్యలు తీసుకోవాలి' అని కోరుతున్నారు పరిశోధకులు. 'ఏఐ బొమ్మలను తల్లిదండ్రులు పర్యవేక్షించడానికి వీలుగా, అందరికీ కనిపించే ప్రదేశాలలో ఉంచాలి. గోప్యతా విధానాలను (ప్రైవసీ ?ౖలసీ) జాగ్రత్తగా చదవాలి' అని స్టడీ రి?ోర్ట్ తల్లిదండ్రులకు సూచించింది.

### నిజ ప్రపంచం వర్సెస్ సాంకేతిక ప్రపంచం

పిల్లల ఆలోచన విధానంపై ఏఐ ప్రభావం ఆందోళన కలిగిస్తుంది. ఏఐ సాధనాలపై అతిగా ఆధారపడడం వల్ల మేధోపరమైన కృషి తగ్గుతుంది అంటున్నారు విశ్లేషకులు. 'ఏఐ బొమ్మలపై అతిగా ఆధారపడితే పిల్లల మెదడులోని భాగాలు అభివృద్ధి చెందడం ఆగి?ోతాయి' అని హెచ్చరిస్తున్నారు. నిజ ప్రపంచం సంక్లిష్టమైనది, అనూహ్యమైనది. మనుషులు తమ జీవితానుభవాల ద్వారా ఎలా మసలుకోవాలో నేర్చుకుంటారు. దీనికి విరుద్ధంగా ఏఐ పరిమితమైన సమాచారంతో పనిచేస్తుంది. 'ఒక పిల్లవాడి చుట్టూ ఉన్న అన్ని రకాల భావోద్వేగాలను ఏఐ బొమ్మలు అందుకోలేవు. దాని ప్రతిస్పందనలు అసంపూర్ణంగా, అనుచితంగా ఉంటాయి. ఇది తప్పుడు మార్గదర్శకత్వానికి దారి తీయడమే కాకుండా సృజనాత్మకంగా ఆలోచించడాన్ని తగ్గించవచ్చు, స్వతంత్రంగా సమస్య పరిష్కారానికి ఆలోచించే అవకాశాలను తగ్గించవచ్చు' అంటుంది జో బర్నార్డ్.

# రవి అస్తమించినా సౌర కాంతులు!



సాధారణంగా సూర్యుడు అస్తమిస్తే సోలార్ ప్లాంట్ల పని ముగిసిపోతుంది. కానీ చైనాలోని గోబీ ఎడారిలో ఉన్న దున్‌హువాంగ్ సోలార్ ప్లాంట్‌ను చూస్తే అది నిజం కాదనిపిస్తుంది. నిప్పులు కురిపించే ఎడారి ఎండను ఒడిసిపట్టి రాత్రి వేళ కూడా విద్యుత్తును ఉత్పత్తి చేస్తూ ఈ ప్లాంట్ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. దాదాపు 12,000 భారీ అద్దాలతో నిర్మితమైన ఈ ప్రాజెక్టు పునరుత్పాదక ఇంధన రంగంలో ఒక సరికొత్త విప్లవమని ప్రముఖ వ్యాపారవేత్త హర్ష్ గోయెంకా తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.

### ఏమిటీ ప్లాంట్ ప్రత్యేకత?

ఈ ప్లాంట్ మనం చూసే సాధారణ ఫోటోవోల్టాయిక్ ప్యానెళ్లతో పనిచేసేది కాదు. దీన్ని 'మొల్టెన్ సాల్ట్ కాన్సంట్రేటెడ్ సోలార్ పవర్' (సీఎస్‌పీ) ప్లాంట్ అని పిలుస్తారు. దీని నిర్మాణం చూస్తే మధ్యలో ఒక భారీ టవర్, దాని చుట్టూ వేల సంఖ్యలో అద్దాలు అమర్చి ఉంటాయి. ఇక్కడ ఉన్న 12,000 అద్దాలు సూర్యుడు కదులుతున్న దిశకు అనుగుణంగా వాటికి అవే పొజిషన్‌ను సర్దుబాటు చేసుకుంటాయి. ఇవి సూర్యరశ్మిని పరావర్తనం చెందించి సరిగ్గా 260 మీటర్ల ఎత్తున్న సెంట్రల్ టవర్‌పైకి కేంద్రీకరిస్తాయి. ఆ టవర్ పైభాగంలో ఉండే రిసీవర్‌లో 'ద్రవ ఉప్పు'(మొల్టెన్ సాల్ట్) ఉంటుంది. అద్దాల నుంచి వచ్చే తీవ్రమైన వేడి వల్ల ఈ ఉప్పు సుమారు 565 డిగ్రీ సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతకు చేరుకుంటుంది.

### రాత్రి పూట విద్యుత్తు ఎలా సాధ్యం?

ఈ ప్లాంట్‌లోని అసలైన మ్యాజిక్ ఇక్కడే ఉంది. పగటిపూట వేడెక్కిన ఈ ద్రవ ఉప్పును భారీ ఇన్సులేటెడ్ ట్యాంకుల్లో నిల్వ చేస్తారు. ఈ ఉప్పు తనలోని వేడిని చాలా కాలం పాటు కోల్పోదు. సూర్యుడు లేని సమయంలో లేదా రాత్రి వేళల్లో ఈ వేడి ఉప్పును ఉపయోగించి నీటిని ఆవిరిగా మారుస్తారు. ఆ ఆవిరి ద్వారా టర్బైన్లను తిప్పి విద్యుత్తును ఉత్పత్తి చేస్తారు. తద్వారా 24 గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా సాధ్యమవుతుంది. ఈ టవర్ ద్వారా ఏటా సుమారు 390 మిలియన్ కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. ఏటా సుమారు 3.5 లక్షల టన్నుల కార్బన్ ఉద్గారాలను దీని ద్వారా తగ్గిస్తున్నారు.

### భవిష్యత్తుకు మార్గదర్శి

ప్రపంచం ప్రస్తుతం శిలాజ ఇంధనాల నుంచి స్వచ్ఛమైన ఇంధనం వైపు మళ్లుతోంది. బ్యాటరీ స్టోరేజ్ ఖరీదైన వ్యవహారంగా ఉన్న తరుణంలో 'మొల్టెన్ సాల్ట్' ద్వారా ఉష్ణాన్ని నిల్వ చేయడం అనేది అత్యంత చౌకైన, సమర్థవంతమైన మార్గం. దున్‌హువాంగ్ ప్రాజెక్టు కేవలం చైనాకే కాదు, ఎడారి ప్రాంతాలు ఎక్కువగా ఉన్న భారత్ వంటి దేశాలకు కూడా ఒక గొప్ప అవకాశం అని కొందరు సూచిస్తున్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\
Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\